

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## సమాజంలో విద్వేషాలు పెంచేలా సాక్షి కథనాలు

- పోలీసులకు న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ ఫిర్యాదు
- తప్పుడు కథనాలపై చర్యలు తీసుకోవాలని వినతి

8

# రతన్ మరణం దేశానికి తీరని లోటు





టాటా భౌతికకాయం వద్ద సీఎం చంద్రబాబు, లోకేష్ నివాళి

- వివరాలు 2 లో..



## మహా దార్శనికుడు రతన్ టాటా

- మంత్రి లోకేష్ నివాళి

3 లో

## రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు

- డిప్యూటీ సీఎం పవన్ నివాళి

## ఉన్నత విలువల మానవతావాది రతన్ టాటా

- ఆయన జీవితం అందరికీ ఆదర్శం
- ఉప్పు నుంచి ఉక్కువరకూ ఎన్నో పరిశ్రమలు
- లక్షలాదిమందికి ఉపాధి కల్పించిన పారిశ్రామిక దిగ్గజం
- పలువురు మంత్రుల నివాళి

4 లో



## వైద్య సిబ్బంది పనివేళలు పాటించాల్సిందే



- మరింత పటిష్టంగా హాజరు నమోదు యాప్‌లు
- పర్యవేక్షణ లోపాలను సవరించాలి
- ఉన్నత స్థాయిలో పర్యవేక్షణ బాధ్యత హెచ్వోడీలకు
- పనివేళల్లో క్రమశిక్షణా రాహిత్యంపై ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి సత్యకుమార్

3 లో

# వరద సాయంపై పేటీఎం బ్యాచ్ ఫేక్ ప్రచారం

- బాధితులను సీఎం చంద్రబాబు అన్ని విధాలా ఆదుకున్నారు
- అయినా తప్పుడు లెక్కలతో వైసీపీ బురద రాజకీయం
- సహాయక చర్యల్లో కనిపించని వైసీపీ నేతలు.. ఇప్పుడు ధర్నాల పేరిట డ్రామాలు
- వైసీపీ నేతల తీరుపై బాధితుల ఛీత్కారాలు
- సీఎం చంద్రబాబు సాయంపై వరద బాధితుల్లో సంతృప్తి
- తీరు మారకుంటే వైసీపీకి ఒక్క సీటూ రాదు
- ధ్వజమెత్తిన ఎంపీ కేశినేని శివనాథ్

6 లో



## రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి

- 17న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ఆదేశం
- అన్ని జిల్లాలోనూ కలెక్టర్ల నేతృత్వంలో నిర్వహణ
- రాష్ట్ర స్థాయిలో అనంతపురంలో ఘనంగా నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశం

4 లో

నాడు పెద్దిరెడ్డి అండతో అక్రమాలు..

## నేడు ఇంటర్ విద్యలో అవినీతి పనులు

- విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం ఫిర్యాదు
- వైసీపీతో అంటకాగి మళ్లీ వీసీ పదవికి ప్రొఫెసర్ పాకులాట
- యలమంచిలి మున్సిపాలిటీలో పనులు చేసినా బిల్లులు రాలేదు
- బీమా కోసం ఇంజక్షన్‌తో జనాల ప్రాణాలు తీస్తున్న హంతక ముఠా
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమానికి వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి నారాయణ, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

5 లో



కూటమి ప్రభుత్వంలో

## రాష్ట్రానికి పరిశ్రమలు



- వైసీపీ అప్పులు చేస్తే.. మేం పెట్టుబడులు తెస్తున్నాం
- 4 నెలల్లో రూ.60 వేల కోట్లకు పైగా పెట్టుబడులు
- ఇదే నిజమైన దసరా పండుగ.. ఇదే సంపద సృష్టి
- జగన్‌రెడ్డి హయాంలో కంపెనీలను తరిమేశారు
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్

8

## క్రీడారంగానికి పూర్వ వైభవం తెద్దాం



- క్రీడా సంఘాల ప్రతినిధుల సమావేశంలో మంత్రి మండిపల్లి పిలుపు
- శాప్ అధ్వర్యంలో మంత్రి మండిపల్లి అధ్యక్షతన సమావేశం
- క్రీడా విధానం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ
- గత ఐదేళ్లలో ఇంత ప్రశాంతంగా చర్చ జరగలేదన్న క్రీడా సంఘాలు
- శాప్, క్రీడా సంఘాలు సంయుక్తంగా క్రీడా రంగం అభివృద్ధికి కృషి చేయాలన్న మంత్రి
- బోగస్ సర్టిఫికెట్లను అరికట్టే బాధ్యత క్రీడా సంఘాలదేనని స్పష్టీకరణ

7 లో

చైతన్యరథం

# రతన్ మరణం దేశానికి తీరని లోటు

## టాటా భౌతికకాయం వద్ద సీఎం చంద్రబాబు, లోకేష్ నివాళి

ముంబయి: దిగ్గజ పారిశ్రామికవేత్త, పద్మవిభూషణ్ గ్రహీత, టాటా సన్స్ సంస్థ గౌరవ చైర్మన్ రతన్ టాటా భౌతికకాయానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. ముంబయిలోని ఎన్సీపీఏ గ్రౌండ్లోని పార్థివదేహం ఎదుట పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్‌తోపాటు, గ్రూప్ ఉన్నతాధికారులు, టాటా కుటుంబ సభ్యులతో చంద్రబాబు, లోకేష్‌లు మాట్లాడారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రతన్ టాటాలాంటి మహోన్నత వ్యక్తి ఈ లోకాన్ని వీడిపోవడం తీరని లోటన్నారు. ప్రజల సందర్శనార్థం రతన్ టాటా పార్థివ దేహాన్ని ముంబయిలోని ఎన్సీపీఏ గ్రౌండ్లో ఉంచారు. ముంబయిలోని వర్లి శ్మశానవాటికలో అధికారిక లాంఛనాలతో మహారాష్ట్ర ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించింది.





ముంబయిలో రతన్ టాటా పార్థివ దేహానికి నివాళులర్పించిన సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్









## ఏపీ కేబినెట్ నివాళి

దిగ్గజ వ్యాపారవేత్త రతన్ టాటా మరణానికి ఏపీ కేబినెట్ నివాళి ప్రకటించింది. ఏపీ సచివా లయంలో రాష్ట్ర మంత్రివర్గం గురువారం ఉద యం భేటీ అయ్యింది.అజెండా అంశాలపై చర్చ ను కేబినెట్ వాయిదా వేసింది. రతన్ టాటా మృతికి సంతాపం ప్రకటించింది. భేటీకిముందు టాటా చిత్రపటం వద్ద సీఎం చంద్రబాబు, మంత్రులు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు.రతన్ టాటా దేశానికి చేసిన సేవలను సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా కొనియాడారు.విలువలతో కూడిన వ్యాపారంతో రతన్ టాటా ఒక పెద్ద బ్రాండ్‌ను సృష్టించారని ముఖ్యమంత్రి అన్నారు. సంపదను సృష్టించడమే కాకుండా... ఆ సంపదను సమాజంలో అన్ని వర్గాలకు చేరేలా పద్మవిభూషన్ రతన్ టాటా ఎంతో కృషి చేశారన్నారు. రతన్ టాటా మృతి పారిశ్రామిక రంగానికే కాకుండా దేశానికే తీర నిలోటని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అనం తరం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ముంబైకి బయలుదేరారు. ముంబయిలోని ఎన్సీ పీఏ గ్రౌండ్లో రతన్‌టాటా పార్థివ దేహాన్ని ప్రజ లు, ప్రముఖుల సందర్శనార్థం ఉంచారు.



చైతన్యరథం

## మహా దార్శనికుడు రతన్ టాటా

- మంత్రి లోకేష్ నివాళి



అమరావతి(చైతన్యరథం): దిగ్గజ పారిశ్రామిక వేత్త రతన్ టాటా మృతి పట్ల రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. విలువలు, మానవత్వంతో కూడిన వ్యాపార సామ్రాజ్యాన్ని నిర్మించిన మహా దార్శనికుడు రతన్ టాటా అని కొనియాడారు. దేశాభివృద్ధి, ప్రజా శ్రేయస్సు, ఉద్యోగుల సంక్షేమమే పరమావధిగా టాటా గ్రూప్ సంస్థలను దశాబ్దాలుగా అదే నిబద్ధతతో నిర్వహించిన పద్మవిభూషణ్ రతన్ టాటా సేవలు చిరస్మరణీయమన్నారు. టాటా గ్రూప్ ఉత్పాదనలు వాడని భారతీయులు ఉండరు. మన దేశంలో ఏ మూల ఏ విపత్తు సంభవించినా భారీ విరాళంతో స్పందించే మానవత్వపు హృదయం రతన్ టాటా ది. నిజాయితీని, నిస్వార్థపరత్వాన్ని టాటా బ్రాండ్‌గా చేసిన రతన్ టాటాకి మరణం లేదు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా జీవించే ఉంటారు. నమ్మకమైన టాటా ఉత్పత్తుల రూపంలో ప్రతి ఇంట్లోనూ మనందరినీ ప్రతిరోజూ చిరునవ్వుతో పలకరిస్తూనే ఉంటారు.. రతన్ టాటా నిరుపమానమైన సేవలను స్మరిస్తూ, అశ్రు నివాళులు అర్పిస్తున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి లోకేష్ నివాళులర్పించారు.

# రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు

- డిప్యూటీ సీఎం పవన్ నివాళి



అమరావతి(చైతన్యరథం): పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతిపట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం దేశానికి తీరని లోటు అన్నారు. దాతృత్వంతో పాటు దేశానికి ఆయన చేసిన సేవలను పవన్ ప్రశంసించారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సంతాపం తెలియజేస్తూ పోస్టు పెట్టారు.

ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గ్రూప్ గౌరవ ఛైర్మన్, పద్మ విభూషణ్ రతన్ నోవల్ టాటా మరణం భారతదేశానికి తీరని లోటు. ఆయన భారత పారిశ్రామిక రంగానికే కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి కూడా ఆదర్శంగా నిలిచారు. రతన్ టాటా నేతృత్వంలో ఉప్పు మొదలుకొని విమానయాన రంగం వరకు భారతదేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించింది. ఆయన హయాంలో టాటా అంటే భారతదేశపు ఉనికిగా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారు. కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయం. ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, టాటా గ్రూప్ సంస్థల కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది. ప్రతీ తరానికి ఆదర్శప్రాయంగా నిలచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు తెలియజేస్తున్నానని పవన్ ట్వీట్ చేశారు.

## ఆదర్శనీయుడు రతన్ టాటా

- టీడీపీ నేతల నివాళి



అమరావతి(చైతన్యరథం): ప్రపంచ పారిశ్రామిక ధీరుడు, విలువలే ఆస్తిగా ఎదిగిన మానవతావాది, వందల కంపెనీలు.. లక్షల కోట్లు ఆస్తులు ఉన్నా.. అత్యంత సామాన్య జీవితాన్ని గడిపిన గొప్ప ఆదర్శవాది, పేదలకు ఆస్తుల్లో వాటాలు పంచి.. వారి గుండెల్లో గూడు కట్టుకొన్న త్యాగధనుడు.. టాటా గ్రూప్ వ్యాపార సామ్రాజ్య విస్తరణతో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతకు తోడ్పడ్డ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా అమరుడైన నేపథ్యంలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేతలు గురువారం ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ప్రజలకోసం, దేశం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. పారిశ్రామికవేత్తలు ఆయన్ను ఆదర్శంగా తీసుకుని దేశంలో పేదరిక నిర్మూలనకు సహకరించాలని, భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ అశోక్ బాబు, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్టీ మీడియా కోఆర్డినేటర్ ధారపునేని నరేంద్రబాబు, నేతలు ఫర్వీన్ తాజ్, దేవినేని శంకర్ నాయుడు, పాతర్ల రమేష్, దేవతోటి నాగరాజు, ములక సత్యవాణి, గాజుల ఖాదర్ భాష, పర్చూరి కృష్ణ, మల్లుదొర, రాజశేఖర్, పీరయ్య, హాజీ హసన్ భాషా, బాపనయ్య, తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి.

# వైద్య సిబ్బంది పనివేళలు పాటించాల్సిందే

- మరింత పటిష్టంగా హాజరు నమోదు యాప్‌లు
- పర్యవేక్షణ లోపాలను సవరించాలి
- ఉన్నత స్థాయిలో పర్యవేక్షణ బాధ్యత హెచ్వోడీలకు
- పనివేళల్లో క్రమశిక్షణా రాహిత్యంపై ఉన్నతాధికారులతో సమీక్షలో మంత్రి సత్యకుమార్



అమరావతి (చైతన్యరథం): ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ వైద్యులు, ఇతర సిబ్బంది నిర్దేశిత పని వేళలు పాటించకపోవడంపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖల మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై గురువారం మూడు గంటలకు పైగా మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులతో లోతుగా సమీక్షించారు. పనివేళల పట్ల నెలకొన్న క్రమశిక్షణా రాహిత్యం, దానిని అరికట్టేందుకు ప్రస్తుతం వివిధ స్థాయిల్లో తీసుకుంటున్న చర్యలు, పరిస్థితిని మెరుగుపర్చేందుకు మున్ముందు చేపట్టాల్సిన చర్యల గురించి వివరంగా చర్చించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, వివిధ శాఖాధిపతులు సమీక్షలో పాల్గొన్నారు. ఎక్కువ మంది క్రమశిక్షణ పాటిస్తున్నా కొంత మంది సిబ్బంది పనివేళలను ఉల్లంఘిస్తుండడంతో ప్రజారోగ్య వ్యవస్థకు చెడ్డ పేరు వస్తోందని మంత్రి అన్నారు.

### శాఖాధిపతులకు హాజరు పర్యవేక్షణ బాధ్యత

వైద్యులు, ఇతర సిబ్బంది ఆలస్యంగా విధులకు రావడం,నిర్దేశిత సమయానికంటే ముందే వెళ్లిపోవడంపై ప్రసార మాధ్యమాల్లో తరచుగా వస్తున్న వార్తలు తనను ఆవేదనకు గురిచేస్తున్నాయని మంత్రి వ్యాఖ్యానించారు. వివిధసమస్యలతో ప్రభుత్వాసుపత్రులకు వచ్చేరోగులకు వైద్యులు అందుబాటులో లేకపోతే వారెంతో ఇబ్బంది పడతారన్నారు.వైద్యులందరూ పనివేళలను పాటించేలా తగుచర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నుంచి అత్యున్నత ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల వరకు వైద్యులు, సహాయక సిబ్బంది హాజరుపై పర్యవేక్షణ జరుగుతున్న తీరును చర్చించి ప్రస్తుతవ్యవస్థలో లోపాల్ని మంత్రి గమనించారు. హాజరును రోజువారీగా పరిశీలించి నిర్దేశిత వేళల మేరకు విధులకు హాజరుకాని సిబ్బందిపై పటిష్టమైన పర్యవేక్షణ లేకపోతే ప్రభుత్వా సుపత్రులకు వచ్చే లక్షలాది ప్రజలకు తీవ్ర అన్యాయం చేసినవారమవుతామని మంత్రి అన్నారు. క్రమశిక్షణ తప్పితే తగు కఠినచర్యలు తీసుకుంటారన్న ఆలోచన,భయం సిబ్బందిలో లేకపోతే పరిస్థితిలో మార్పురాదని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వాసుపత్రుల్లో హాజరు విషయంలో నిత్య పర్యవేక్షణ బాధ్యతను మంత్రిత్వ శాఖలోని వివిధ శాఖాధిపతులకు అప్పగించి,వీలైనంత త్వరలోమార్పు తెచ్చేందుకు తగు చర్యల్ని చేపట్టాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.

### ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను పరిశీలించిన మంత్రి

ఎఫ్ఆర్ఎస్(ముఖ గుర్తింపు) విధానంలో వైద్య సిబ్బంది తమహాజరును నమోదు చేయడానికి రూపొందించిన యాప్‌ను మంత్రి నిశితంగా పరిశీలించారు. ఈ యాప్ ప్రయోజనాన్ని, దానిని వినియోగిస్తున్న తీరుపై మంత్రి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ యాప్ ద్వారా సెప్టెంబరు నెలలో నమోదైన హాజరును మంత్రి పరిశీలించారు. ఉన్నతాధికారుల స్థాయిలో సమ ర్థవంతమైన పర్యవేక్షణకు అవసరమైన కొన్ని మార్పుల్ని మంత్రి సూచించారు. మూడు రోజులపాటు నిర్దేశిత వేళల మేరకు విధులు నిర్వహించకపోయినా, అనుమతి లేకుండా గైర్హాజరైనా ఒకరోజు జీతం కోతవిధిస్తున్నామని మంత్రికి అధికారులు వివరించారు. ఈ యాప్‌ను మరింత మెరుగుపర్చి పనివేళల్ని ఉల్లంఘించే సిబ్బందికి ఆమేరకు సమాచారం అందించటంతో పాటు ఆటోమేటిక్‌గా షోకాజ్ నోటీసు జారీచేసే విధంగా యాప్‌లో మార్పులు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

చైతన్యరథం

# ఉన్నత విలువల మానవతావాది రతన్ టాటా

- ఆయన జీవితం అందరికీ ఆదర్శం
- ఉప్పు నుంచి ఉక్కువరకూ ఎన్నో పరిశ్రమలు
- లక్షలాదిమందికి ఉపాధి కల్పించిన పారిశ్రామిక దిగ్గజం
- పలువురు మంత్రుల నివాళి



అమరావతి (చైతన్యరథం): ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా మంత్రులు సంతాపం తెలిపారు. అలాగే ఏపీ కేబినెట్‌లో కూడా రతన్ టాటా మృతి పట్ల సంతాపం తెలియజేశారు. రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. కేవలం పారిశ్రామికవేత్తగా మాత్రమే కాకుండా ఉన్నతమైన విలువలు కలిగిన ఆదర్శవాది రతన్ టాటా అని తెలిపారు. రతన్ టాటా జీవితం అందరికీ ఆదర్శమన్నారు. విద్య, వైద్యం వంటి రంగాల్లో రతన్ టాటా సేవలు అద్వితీయమని కొనియాడారు. కేవలం మన దేశంలోనే కాకుండా 100కు పైగా దేశాల్లో అనేక పరిశ్రమలు స్థాపించి అనేకమందికి ఉపాధి చూపించారన్నారు. రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

### ఏపీతో మంచి అనుబంధం: పయ్యావుల



దేశ నిర్మాణంలో కీలక భాగస్వామి రతన్ టాటాకు గౌరవ సూచకంగా ఏపీ కేబినెట్ నివాళులు అర్పించిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఉప్పు నుంచి ఉక్కు దాకా ఆయన అనేక పరిశ్రమలు స్థాపించి లక్షలాది మందికి ఉపాధి కల్పించారన్నారు. ఏపీ ప్రజలతోనూ ఆయనకు మంచి అనుబంధం ఉందన్నారు. సామాజిక బాధ్యతగా టాటా సంస్థలు ఏపీ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నాయన్నారు. రతన్ టాటా మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కేబినెట్‌ను వాయిదా వేశామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

### రతన్ టాటా జీవితం యువతకు మార్గదర్శకం: బీసీ జనార్ధన్‌రెడ్డి



దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా మరణంపై రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రతన్ టాటా మరణం దేశానికి, పారిశ్రామిక రంగానికి తీరని లోటన్నారు. విలువలు, విశ్వసనీయత, మానవత్వం కలబోసిన మహనీయుడు రతన్ టాటా అని.. ఆదర్శప్రాయుడైన రతన్ టాటా జీవితం యువతకు మార్గదర్శకం, అనుసరణీయమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని మంత్రి జనార్ధన్ రెడ్డిఅన్నారు.

### దేశం గొప్ప మానవతావాదిని కోల్పోయింది: మంత్రి కొండపల్లి



రతన్ టాటా మృతి పట్ల సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొండపల్లి శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. రతన్ టాటా మరణం పారిశ్రామిక రంగానికి, ఈ దేశానికి తీరని లోటన్నారు. ఆయన గురించి తెల్సుకోవాల్సినది చాలా ఉంది. ఈ దేశం గొప్ప మానవతావాదిరని కోల్పోయిందన్నారు. విలువలకు నిలువుటద్దం రతన్ టాటా అని... ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం ఆయన నైజమన్నారు. పుట్టుకతో కోటీశ్వరుడైనా, అంతర్జాతీయ స్థాయి పారిశ్రామిక దిగ్గజంగా ఎదిగినా, సామాన్య జీవనం సాగిగించిన మహోన్నత వ్యక్తి రతన్ టాటా అని కొనియాడారు. ఆయనను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

### దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక: మంత్రి సవిత



దిగ్గజ పారిశ్రామిక వేత్త రతన్ టాటా మృతిపై బీసీ సంక్షేమ, చేనేత, జౌళిశాఖల మంత్రి సవిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకు రతన్ టాటా వెన్నుముక అని కొనియాడారు. కేవలం లాభాల కోసమే కాకుండా ప్రజల కోణంలోనూ ఆలోచించి ఎన్నో పరిశ్రమలు నెలకొల్పి ఉద్యోగ విప్లవం సృష్టించిన పారిశ్రామిక వేత్త రతన్ టాటా అని కొనియాడారు. దేశం కోసం, ప్రజల కోసం. పనిచేసిన పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా అన్నారు. సేవా కార్యక్రమాల్లోనూ ఆయన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని, రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటని మంత్రి సవిత వ్యాఖ్యానించారు.

### దాతృత్వంలో సాటిలేని రతన్ టాటా: మంత్రి దుర్గేష్



పారిశ్రామిక రంగంతో పాటు సామాజిక సేవా రంగంలో తనదైన ముద్ర వేసిన టాటా గ్రూప్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా మృతిపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సంతాపం వ్యక్తంచేశారు. భారత పారిశ్రామిక రంగానికి దశ, దిశ చూపించి నవతరం పారిశ్రామిక వేత్తలకు ఆదర్శప్రాయులైన గొప్ప వ్యక్తి రతన్ టాటా అని వెల్లడించారు. పారిశ్రామిక రంగానికి మానవీయ కోణం జోడించి పేద ప్రజల సంక్షేమం గురించి ఆలోచించిన మానవతావాది రతన్ టాటా అని కొనియాడారు. దేశమే ముందు అనే సిద్ధాంతాన్ని ఆజన్మాంతం ఆచరించిన మహనీయులు రతన్ టాటా అన్నారు. దాతృత్వంలో రతన్ టాటాకు ఎవరూ సాటిరారని.. కరోనా సంక్షోభ సమయంలో ఆయన వ్యవహరించిన విధానం, అత్యవసరంగా స్పందించిన తీరు, ఖర్చు చేసిన సొమ్ము వెలకట్టలేనిదన్నారు. రతన్ టాటా మరణం దేశానికి, పారిశ్రామిక రంగానికి తీరని లోటుగా వర్ణించారు. రతన్ టాటా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి కందుల దుర్గేష్ ప్రార్థించారు.

### రతన్ టాటా జీవితం ఎందరికో ఆదర్శం: మంత్రి టీజీ భరత్



దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా మృతి పట్ల రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ సంతాపం వ్యక్తంచేశారు.రతన్ టాటా మరణవార్త తనను ఎంతో దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. రతన్ టాటా ఆలోచనా విధానంతో టాటా గ్రూప్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లారని చెప్పారు. ఆయన ఎన్నో పరిశ్రమలు నెలకొల్పి లక్షలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని మంత్రి భరత్ కొనియాడారు.భారతదేశంలో పారిశ్రామిక రంగం ఎదుగుదలకు ఆయన ఎంతో కృషి చేశారన్నారు. రతన్ టాటా జీవితం ఎంతో మందికి ఆదర్శమన్నారు.

# రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి

- 17న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని ఆదేశం
- అన్ని జిల్లాలోనూ కలెక్టర్ల నేతృత్వంలో నిర్వహణ
- రాష్ట్ర స్థాయిలో అనంతపురంలో ఘనంగా నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశం

అమరావతి (చైతన్యరథం): ఈ నెల 17వ తేదీన వాల్మీకి జయంతిని రాష్ట్ర పండగగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. అన్న జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో నిర్వహించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో అనంతపురంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించాలని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, ఆ శాఖాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబనాయుడు ఆదేశించారన్నారు. సీఎం ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో వాల్మీకి జయంతి నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు కలెక్టర్లకు ఆదేశాలు జారీచేయాలని బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి పోలా భాస్కర్‌ను మంత్రి ఆదేశించారు. రాష్ట్రస్థాయిలో వాల్మీకి జయంతిని అనంతపురంలో అదే రోజు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు భారీ ఏర్పాట్లు చేయాలన్నారు. ఆనందోత్సాహలతో వాల్మీకి జయంతి నిర్వహించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్ మాట్లాడుతూ,వాల్మీకి జయంతిని అధికారికంగా నిర్వహించేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీచేయనున్నట్లు తెలిపారు.



# నాడు పెద్దిరెడ్డి అండతో అక్రమాలు..
# నేడు ఇంటర్ విద్యలో అవినీతి పనులు

- చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘ నాయకుల ఫిర్యాదు
- వైసీపీతో అంటకాగి మళ్లీ వీసీ పదవికి ప్రొఫెసర్ పాకులాట
- యలమంచిలి మున్సిపాలిటీలో పనులు చేసినా బిల్లులు రాలేదు
- బీమా కోసం ఇంజక్షన్‌తో జనాల ప్రాణాలు తీస్తున్న హంతక ముఠా
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావేదిక కార్యక్రమానికి వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి పొంగూరు నారాయణ, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



మంగళగిరి (చైతన్యరథం): అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతూ ఆర్ఐవో పోస్టు నుంచి తొలగించబడ్డాడు.. గత ప్రభుత్వంలో రాజకీయ పలుకుబడితో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండతో కడప జిల్లా వృత్తి విద్యాధికారిగా నియమితుడయ్యాడు.. నేడు ఇంటర్ విద్యలో పనిచేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ అక్రమ బదిలీలతో మళ్లీ అవినీతి సంపాదనకు శ్రీకారం చుట్టాడు.. విద్యా వ్యవస్థలో తులసి వనంలో గంజాయి మొక్కలా ఉన్న ఎస్.రవిపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ విద్యార్థి సంఘ నాయకులు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజా వినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. మంత్రి పొంగూరు నారాయణ, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అర్జీ స్వీకరించి విచారించి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.

- ఎవరికీ అనుమానం రాకుండా డెలివరీ బాయ్‌లా వచ్చి ఒక్క ఇంజక్షన్ పొడిచి గుండెపోటు వచ్చేలా చేసి మనిషిని చంపేసి అతనికి రావాల్సిన క్లెయిమ్‌లను కొట్టేస్తున్నారు.. విభేదాలు ఉన్న, కోర్టు కేసులు ఉన్న కుటుంబాలే వారి టార్గెట్.. మందుల షాపులు పెట్టుకుని నకిలీ డాక్టర్లు ఒక ముఠాగా తయారై జనాల ప్రాణాలు తోడేస్తున్నారు.. వారిపై చర్యలు తీసుకోవాలని కాకినాడ నుంచి వచ్చిన పలువురు ఫిర్యాదు చేశారు.
- తమ వ్యవసాయ భూమిని వైసీపీ గూండా గోరా శ్రీను(బెజవాడ శ్రీను) దౌర్జన్యంగా దున్నుతున్నాడని.. అతని దౌర్జన్యాలను అరికట్టి న్యాయం చేయాలని ప్రకాశం జిల్లా గిద్దలూ రు నియోజకవర్గం రాజుపాలెంకు చెందిన అంజనేయ సాగరప్రసాద్ అభ్యర్థించా డు.
- తమ భూమిని ఆక్రమించి వైసీపీ నేతలు అక్రమ వెంచర్లు వేస్తున్నారని, అడ్డుకోవడా నికి వెళితే దుర్భాషలాడుతున్నారని ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం మోటుపల్లి గ్రామా నికి చెందిన బసవమ్మ ఫిర్యాదు చేసింది. అధికారులు విచారించి అక్రమార్కులు వేస్తున్న వెంచర్‌ను తొలగించి తమకు న్యాయం చేయాలని వేడుకుంది.
- కరోనా సమయంలో వందల మంది కరోనా పేషెంట్ల కోసం సరఫరా చేసిన టెంట్లు, బెడ్‌షీట్‌లు, దుస్తులు, షాంపులు, వాటర్ టిన్నులు ఇతరత్రా దాదాపు రూ.50 లక్షలకు పైగా ప్రభుత్వం ఆదేశాల మేరకు అప్పుగా తెచ్చి ఖర్చు పెట్టాం..ఇప్పటికీ డబ్బులు అందలేదు.. దయచేసి తమకు బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని భీమ వరానికి చెందిన గంటా వెంకటసురేష్ నేతల ముందు వాపోయాడు.
- తాము మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల్లోభాగంగా 2018లో చేపట్టిన పనులకు ఇప్పటికీ బిల్లులు రాలేదని అనకాపల్లి జిల్లా యలమంచిలి మున్సిపాలిటీ కొక్కిరాపల్లికి చెందిన గొర్లె కొండలరావు తెలిపాడు. తాము టీడీపీకి చెందిన వారమని బిల్లులు రాకుండా అడ్డుకున్నారని.. బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని కోరారు.
- శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రూరల్ డెవలప్‌మెంట్‌లో పనిచేస్తున్న ఓ ప్రొఫెసర్ గత ప్రభుత్వంలో వైసీపీతో అంటకాగి మళ్లీ నేడుపదవి కోసం పాకులాడుతున్నాడని..వీసీ పదవికోసం దర ఖాస్తు చేసుకున్నాడని.. పదవి ఇవ్వకుండా చూడా లని పలువురు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.
- తన భూమిని తనకు తెలియకుండానే బి.పవన్‌కుమార్, బి.మధులు కలిసి మరొక వ్యక్తికి అమ్మారు..తహసీల్దారుకు ఫిర్యాదు చేసినా అక్రమార్కులకు కొమ్ముకాస్తున్నారు..దీనిపై విచారించి న్యాయం చేయాలని బాధితురాలు వి.వరదమ్మ ఫిర్యాదు చేసింది.
- సెగ్గెం నాగేశ్వరరావు, సెగ్గెం పద్మ తమ భూమిని అమ్ముకుని తనను ఇబ్బంది పెడుతున్నారని చల్లా వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. స్పందించిన నాయకులు పోలీసు అధి కారులతో మాట్లాడి విచారించి బాధితుడికి న్యాయం చేయాలని సూచించారు.
- మున్సిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయులను డీఎస్సీ ద్వారా నియమిస్తూ బదిలీలు చేయకపోవడంతో ఎంతోమంది భార్యభర్తలు వేరు వేరు జిల్లాల్లో కుటుంబాలకు దూరంగా ఉండి ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి మున్సి పల్ ఉపాధ్యాయులకు జిల్లా బదిలీలు, సాధారణ బదిలీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.





## పెనుకొండ దాతల విరాళం రూ.3.50 లక్షలు

### సీఎం చంద్రబాబుకు అందజేసిన మంత్రి సవిత



అమరావతి (చైతన్యరథం): విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సాయం నిమిత్తం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ దాతలు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)కి అందజేసిన రూ.3.50 లక్షలను సీఎం చంద్రబాబుకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత అందజేశారు.

గురువారం మంత్రిమండలి సమావేశం అనంతరం సీఎం చంద్రబాబునాయుడికి మంత్రి చెక్‌లను అందజేశారు. పెనుకొండ పట్టణానికి చెందిన ప్రగతి, రేవతి, బాబా ఫక్రుద్దీన్, దాదా పీర్, బాబా మహిళా గ్రామ సమాఖ్యల్లోని సభ్యులు అందజేసిన రూ.1.50 లక్షలు, బూదిలి గ్రామానికి చెందిన భ్రమరాంబిక మహిళా సంఘ సభ్యులు ఇచ్చిన రూ.50 వేలు, ఆంధ్రప్రదేశ్ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ రూ.లక్ష, పరిగి మండలకేంద్రానికి చెందిన ఇటుక బట్టీ యజమానులు రూ.50 వేలు... ఇలా మొత్తం రూ.3.50 లక్షలను సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ...విజయవాడ వరద బాధితులను ఆదుకోడానికి ముందుకొచ్చిన పెనుకొండ నియోజక వర్గానికి చెందిన దాతలను అభినందించారు. ఇదే స్ఫూర్తితో మరికొందరు దాతలు బాధితులను ఆదుకోడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## వరద బాధితులకు పుట్టపర్తి ప్రజల విరాళం రూ.25 లక్షలు



- మంత్రి లోకేష్‌కు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి
- కృతజ్ఞతలు తెలిపిన మంత్రి

అమరావతి(చైతన్యరథం): విజయవాడ వరద బాధితుల సహాయార్థం పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున 25 లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి గురువారం రాష్ట్ర విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను సచివాల యంలోని మంత్రి ఛాంబర్‌లో కలిసి ఆర్థిక సాయం చెక్‌ను అందజేశారు.

కష్టాల్లో ఉన్న వరద బాధితులను ఆదు కునేందుకు ఎంతో మానవత్వం చూపి ముందుకు వచ్చిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు, ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘు నాథ్‌రెడ్డిలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## పైడితల్లి అమ్మవారి ఉత్సవాలకు రండి

- సీఎం చంద్రబాబు సహా మంత్రులకు ఆహ్వానం
- ఆహ్వాన పత్రికలు అందజేసిన మంత్రి కొండపల్లి, ఎంపీ కలిశెట్టి, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

అమరావతి(చైతన్యరథం): ఈనెల 14, 15 తేదీల్లో విజయనగరంలో జరిగే పైడితల్లి అమ్మవారి తొలేళ్లు, సిరిమానోత్సవం కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు క్యాబినెట్ సహచరులు అందరినీ ఆహ్వానిస్తూ వారికి రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆహ్వాన పత్రికలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా గుర్తించిన నేపథ్యంలో అధికారికంగా మొదటిసారిగా రాష్ట్ర ఉత్సవంగా జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని, మంత్రులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఉత్తరాంధ్రలో అతిపెద్ద పండుగైన పైడితల్లి అమ్మవారి ఉత్సవాలలో పాల్గొని ఆ అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారందరికీ విజ్ఞప్తి చేశారు.

# విజయవాడ-నూజివీడు రహదారికి మరమ్మతులు

- ఇటీవల బుడమేరు వరద నీరు వెళ్లేందుకు కొన్ని చోట్ల రోడ్డు తొలగింపు
- ఆ ప్రాంతాల్లో బాక్స్ కల్వర్టుల ఏర్పాటుకు నిర్ణయం
- మంత్రులు జనార్ధన్‌రెడ్డి, నారాయణ చర్చలు



అమరావతి (చైతన్యరథం): ఇటీవలి బుడమేరు వరదల్లో దెబ్బతిన్న విజయవాడ-నూజివీడు ప్రధాన రహదారి మరమ్మతులపై రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ చర్చించారు. సచివాలయంలోని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మంత్రి నారాయణ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు మంత్రుల భేటీ సందర్భంగా విజయవాడ నగర పరిధిలో గత నెలలో బుడమేరు వరదల కారణంగా పలు ప్రాంతాల్లో ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్న అంశం చర్చకు వచ్చింది. ముఖ్యంగా నూజివీడు వెళ్లే రోడ్డును పలు చోట్ల తాత్కాలికంగా తొలగించి, వరద నీటిని బయటకు పంపించాల్సి వచ్చింది. అనంతరం ఆ రోడ్డును పునర్ నిర్మించారు. అయితే భవిష్యత్తులో వరదల సమస్య పునరావృతం అయితే, శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలనే ఆలోచనతో మంత్రులు జనార్ధన్ రెడ్డి, నారాయణ చర్చించారు. ముఖ్యంగా నాడు తాత్కాలికంగా రోడ్డు తొలగించిన ప్రాంతంలో బాక్స్ కల్వర్టులు నిర్మించేందుకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖతో, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సమన్వయం చేసుకుని ఆ దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్‌కు మంత్రులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరువురు మంత్రులతో పాటు, ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వరద సాయంపై పేటీఎం బ్యాచ్ ఫేక్ ప్రచారం

- బాధితులను సీఎం చంద్రబాబు అన్ని విధాలా ఆదుకున్నారు
- అయినా తప్పుడు లెక్కలతో వైసీపీ బురద రాజకీయం
- సహాయక చర్యల్లో కనిపించని వైసీపీ నేతలు.. ఇప్పుడు ధర్నాల పేరిట డ్రామాలు
- వైసీపీ నేతల తీరుపై బాధితుల ఛీత్కారాలు
- సీఎం చంద్రబాబు సాయంపై వరద బాధితుల్లో సంతృప్తి
- తీరు మారకుంటే వైసీపీకి ఒక్క సీటూ రాదు
- ధ్వజమెత్తిన ఎంపీ కేశినేని శివనాథ్

అమరావతి(చైతన్యరథం): గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడను బుడమేరు వరదలు ముంచెత్తితే ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొని బాధితులను అన్ని విధాలా ఆదుకుంటే వైసీపీ పేటీఎం బ్యాచ్ మాత్రం విష ప్రచారం చేస్తోందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మండిపడ్డారు. వరద ముంచెత్తిన సమయంలో సీఎం చంద్రబాబు 12 రోజులు పాటు కలెక్టరేట్‌లోనే ఉండి, సహాయ కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించి తమకు ఆహారం, తాగునీరు, ఇతర సరుకులు, సామగ్రి సక్రమంగా పంపిణీ అయ్యేలా చర్యలను తీసుకున్నారని బాధితులు సంతృప్తి వ్యక్తం చేస్తుంటే..వైసీపీ పేటీఎం బ్యాచ్ మాత్రం వరద సాయం కోసం చేసిన ఖర్చుపై తప్పుడు ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. వరద సహాయక చర్యల్లో ఎక్కడా కనిపించని వైసీపీ పేటీఎం బ్యాచ్ నేతలు ఇప్పుడు మాత్రం గోబెల్స్ ప్రచారంతో విజయవాడ వరద బాధితులపై కపట ప్రేమ కనబరుస్తూ ధర్నాలు చేయటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు.

మంగళగిరిలోని టీడీపీ కేంద్రకార్యాలయంలో గురువారం నిర్వహించిన మీడియాసమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ వరద బాధితులను సీఎం చంద్రబాబు అన్ని విధాలా ఆదుకున్నారన్నారు. బాధితులందరూతమకు సీఎం చంద్రబాబు అన్నివిధాలా అండగా ఉన్నారని ముక్తకంఠంతో చెబుతుంటే.. ప్రజలు ఛీకొట్టిన కొంత మంది నేతలు మాత్రం మొసలి కన్నీరు కారుస్తూ డ్రామాలు ఆడుతున్నారన్నారు. ఈ పేటీఎం బ్యాచ్ వరద సమయంలో ఒక్కరు కూడా కనిపించలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిద్రాహారాలు లేకుండా నిర్విరామంగా శ్రమించి విజయవాడ వరద బాధితులను ఆదుకున్నారు. ముంపునకు గురైన ప్రతి వీధికి వెళ్లి ప్రజలను ఓదార్చి, ధైర్యం చెప్పి, సహాయం అందించి కృషిచేశారు. విజయవాడ ప్రజలు చంద్రబాబు నాయుడు చేసిన వరద సహాయం గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు. చంద్రబాబుని గెలిపించు కోవడం వల్లనే వరద విపత్తు నుంచి త్వరగా బయటపడ్డాం అని 98 శాతం విజయవాడ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎంపీ కేశినేని తెలిపారు.

### జనం ఛీదరించుకుంటున్నారు

ప్రజలు గట్టిగా బుద్ధిచెప్పి ప్రతిపక్ష హెూదా లేకుండా చేసినా కూడా వైసీపీ నేతలు ఇంకా అబద్ధాలు చెప్పడం మానలేదు. వాళ్లు పొరపాటున కూడా ఒక్క నిజం చెప్పరు. వరద సాయం గురించి వైసీపీ నేతలు మాట్లాడే మాటలను చూసి విజయవాడ ప్రజలు అస్యహించుకుంటున్నారు.అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టీడీపీ పై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. కాని ప్రజలెవ్వరూ వాటిని నమ్మే పరిస్థితి లేదు. ఇదే విధంగా వ్యవహరిస్తే భవిష్యత్‌లో వైసీపీకి ఒక్క సీటు కూడా రాదని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు.

### దేశంలోనే కొత్త ఒరవడి

వరదల వల్ల మొత్తం రూ.7,600కోట్లు నష్టం వచ్చింది. అంతపెద్ద వరద వచ్చినా ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా ప్రజలకు మనోధైర్యాన్ని పెంచి చంద్రబాబు ప్రభుత్వం సాయం అందించింది. వరద సమయంలో 18గంటలు పని చేసిన ఏకైన వ్యక్తి సీఎం చంద్రబాబు. వరద నీరు తగ్గిన తరువాత 350 ఫైర్ ఇంజిన్లు పెట్టి ఇళ్లు, రోడ్లు శుభ్రం చేయించి సీఎం చంద్రబాబు దేశంలోనే కొత్త ఒరవడి సృష్టించారు. 78,000 ఇళ్లను ఫైర్ ఇంజిన్లు పెట్టి శుభ్రం చేయించారు. మేం అడగకుండానే వరద బాధితులను ఆదుకోవడానికి చంద్రబాబుపై ఉన్న నమ్మకంతో ప్రజలు స్వచ్ఛందంగా రూ.450కోట్లకు పైగా విరాళాలు అందించారు. నష్టపోయిన ప్రతిఒక్కరికి పరిహారం అందించాం. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మంది వరద బాధితులకు కూటమి ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో రూ.600 కోట్లు జమ చేసింది. పేటీఎం బ్యాచ్ మాత్రం అసత్య ప్రచారంతో ప్రజలను మోసం చేస్తోంది. వీళ్లు ఏ విషయంలోనూ నిజం చెప్పరు. వీళ్లు బ్లూ బుక్ ఒకటి పెట్టారు.. వైసీపీ నేతల్లో ఎవరైతే అబద్ధాలు ఎక్కువ చెబుతారో, స్థలాలు ఆక్రమించుకుంటారో వారి పేర్లు ఆ బ్లూ బుక్ లో రాసుకుంటారట అని ఎంపీ కేశినేని ఎద్దేవా చేశారు.



### సాక్షిలో తప్పుడు రాతలు

వరద బాధితులకు ఆహారం కోసం రూ.57.4కోట్లు ఖర్చు చేశారు.. కానీ సాక్షి పత్రికలో రూ.368 కోట్లు ఖర్చు చేశారని రాసుకున్నారు. అగ్గిపెట్టెలకు రూ.23 లక్షలు అయితే.. రూ. 23కోట్లు అని వేశారు.మంచి నీళ్ల బాటిల్స్‌కు రూ.26కోట్లు అయ్యాయి అని రాశారు.కానీ చేసిన ఖర్చు రూ.11.22 కోట్లు మాత్రమే. శానిటేషన్, క్లీనింగ్ రూ.51కోట్లు అని రాశారు. కాని ఖర్చు చేసింది రూ.18.34కోట్లు.నిత్యావసరాల పంపిణీకి రూ.61.28 కోట్లు అన్నారు. కాని ప్రభుత్వం ఖర్చు చేసింది రూ.63 కోట్లు. వరదలవల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు చంద్రబాబు ప్రభుత్వం హెక్టార్‌కు రూ.25వేలు ఇస్తే.. వైసీపీ హయాంలో రూ.15 వేలు మించి ఏ రోజూ ఇవ్వలేదు. నీట మునిగిన ఇళ్లకు ఇప్పుడు రూ.25 వేలు ఇస్తే.. వైసీపీ హయాంలో రూ.2 వేలు నుంచి రూ.4 వేలు మాత్రమే ఇచ్చారు. అది కూడా నీతిగా, న్యాయంగా జరగలేదు. వరదల్లో దెబ్బతిన్న చిన్న, దెబ్బతిన్న మధ్య తరహా పరిశ్రమలకు రూ.50 వేల నుంచి లక్షన్నర రూపాయల వరకు ఆర్థిక సాయం అందించాం. చేనేతలకు మేము రూ.25 వేలు ఇస్తే.. వైసీపీ హయాంలో రూ.10 వేలు మాత్రమే ఇచ్చారని ఎంపీ కేశినేని వివరించారు.

### జగన్ ప్రచార పిచ్చికి, విలాసాలకు రూ.4.8 వేల కోట్లు తగలేశారు

వైసీపీ హయాంలో ప్రజలకు సాయం చేయటానికి చేతులు రాలేదు కానీ, జగన్ రెడ్డి ప్రచార పిచ్చికి, విలాసాలకు మాత్రం రూ.4,878 కోట్ల ప్రజా ధనాన్ని వృథాచేశారు. వీటిలో సచివాలయాలకు రంగులు వేయడానికి రూ.3000 కోట్లు, సర్వే రాళ్ల మీద జగన్ బొమ్మ వేయడానికి రూ.700 కోట్లు, రుషి కొండమీద విలాసవంతమైన రాజ భవనానికి రూ.600 కోట్లు, ఐదేళ్లలో సాక్షి పత్రికలో జగన్ బొమ్మను చూపించడానికి రూ.500 కోట్లు, పట్టాదారు పాస్ పుస్తకం మీద జగన్ బొమ్మకు రూ. 13కోట్లు, తాడేపల్లి ప్యాలెస్ వసతుల కోసం రూ.16 కోట్లు, జగన్ ఎగ్ పఫ్‌లు తినడానికి రూ.3.5కోట్లు,మద్యం దుకాణాల్లో ఎలుకలు పట్టడానికి రూ.కోటి 36లక్షలు, జగన్ కుటుంబ వ్యక్తిగత పర్యటనలకి రూ.25 లక్షలు, తాడేపల్లి ప్యాలెస్‌లో తాత్కాలిక ఖర్చులకు రూ.22.5 లక్షలు ఖర్చు చేశారు. ఇదంతా ప్రజాధనం. దీన్ని దుర్వినియోగం చేశారు. ప్రజల ఆస్తులను లూటీ చేశారు. కాని కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజల కోసం కష్టపడుతోందని ఎంపీ కేశినేని అన్నారు.

### ప్రజల విశ్వాసం కోల్పోయిన వైసీపీ

వరద ప్రభావిత ప్రాంతాల్లో జగన్ 15 నిమిషాలు మాత్రమే పర్యటించారు. ప్రజలు తిరగబడటంతో వెంటనే వెనుదిరిగారు. విజయవాడలో ఇప్పుడు వరద బాధితులపై లేని ప్రేమ నటిస్తూ ధర్నా చేసిన వైసీపీ నేతల్లో ఒక్కరు కూడా కష్టంలో ఉన్నప్పుడు వరద బాధితులను పరామర్శించలేదు. వైసీపీ నేతలకు తెలిసింది శవ రాజకీయాలు మాత్రమే. ప్రజల ఆస్తులు దోచుకోవడం.. దాచుకోవడం తప్ప ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశం వైసీపీ నేతలకు లేదు. వరద సమయంలో మీరంతా ఏమైపోయారు. వైసీపీ నేతల గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మరు. ఇలాంటి డ్రామాలు వేస్తే ఈ సారి ఒక్క సీటు కూడా రాదు. వైసీపీ ప్రజల విశ్వాసం కోల్పోయింది. విజయవాడను వరద విపత్తు నుంచి కాపాడిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కూటమి ప్రభుత్వంలో దసరా ఉత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు.

# క్రీడారంగానికి పూర్వ వైభవం తెద్దాం

- క్రీడా సంఘాల ప్రతినిధుల సమావేశంలో మంత్రి మండిపల్లి పిలుపు
- శాప్ అధ్వర్యంలో మంత్రి మండిపల్లి అధ్యక్షతన సమావేశం
- క్రీడా విధానం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ
- గత ఐదేళ్లలో ఇంత ప్రశాంతంగా చర్చ జరగలేదన్న క్రీడా సంఘాలు
- శాప్, క్రీడా సంఘాలు సంయుక్తంగా క్రీడా రంగం అభివృద్ధికి కృషి చేయాలన్న మంత్రి
- బోగస్ సర్టిఫికెట్లను అరికట్టే బాధ్యత క్రీడా సంఘాలదేనని స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో భ్రష్టు పట్టిన రాష్ట్ర క్రీడారంగానికి తిరిగి పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనలతో క్రీడా సంఘాలతో చాలాకాలం తర్వాత రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) సమావేశం ఏర్పాటు చేసింది. విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం మంత్రి మండిపల్లి అధ్యక్షతన శాప్ ఆధ్వర్యంలో క్రీడా సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఎండీ గిరీష్, పలు క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ తప్పిదాలు పునరావృతం కారాదు

సమావేశంలో క్రీడా సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ క్రీడాకారులకు సంబంధిత సంఘాలు ఎంతగానో సహకరిస్తున్నాయన్నారు. పేద బిడ్డలను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో క్రీడలకు శాప్ ద్వారా ఆర్థిక సాయం, తోడ్పాటు ఉండాలని కోరారు. క్రీడాకారులకు మౌలిక సదుపాయాల కల్పనకు క్రీడా సంఘాలు కట్టుబడి ఉన్నాయన్నారు. 2019 -24 మధ్య కాలంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కానివ్వకూడదని, క్రీడా సంఘాల అభిప్రాయాలు తప్పనిసరిగా పరిగణలో తీసుకోవాలని కోరారు. ఒలంపిక్స్‌లో మన క్రీడాకారులు మరింత ఎక్కువ మంది పాల్గొనేలా క్రీడా సంఘాలు తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని, అలాగే క్రీడలనే భవిష్యత్తుగా చేసుకున్న క్రీడాకారులను ప్రోత్సహించే బాధ్యత అందరి మీద ఉందన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో ముందుకు సాగాలని, వివిధ ప్రాంతాల్లో జరిగే పోటీల్లో పాల్గొనే క్రీడా జట్లుకు టీఏ, డీఏలు అమలు చేయాలని, క్రీడాకారులకు జీవితాలు నిలబెట్టేలా శాప్ కార్యాచరణ రూపొందించాలని కోరారు. జీవో నెంబర్ 62ను విద్యాశాఖ అమలు చేయాలన్నారు. క్రీడా సంఘాలు లేనిదే క్రీడలు లేవన్నారు. కొందరు క్రీడాకారులు బోగస్ సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగంలో చేరడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. క్రీడలకు సంబంధించిన అన్ని జీవోలను మిళితం చేసి ఒకే జీవో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. 350 పోస్టులను భర్తీ చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడా సంఘాలను విస్మరించారని, శాప్‌లో ఎవరూ వారి సమస్యలు వినేవారు కాదని వాపోయారు. క్రీడాకారుల బాగోగుల కోసమే క్రీడా సంఘాలు ఉన్నాయని వారు తెలిపారు. సంఘాలకు శాప్ ద్వారా ఆర్థిక సహకారం అందించాలని కోరారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఇంత ప్రశాంతమైన వాతావరణంలో జరిగిన సమావేశం ఇదేనని కితాబు ఇచ్చారు. మల్టీపర్పస్ స్టేడియాలు ఏర్పాటు చేయాలని, ఈ ప్రభుత్వం హయాంలో సీఎం చంద్రబాబు విజన్‌కి అనుగుణంగా క్రీడలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

## ఆరు నెలలకోసారి సమావేశం

అనంతరం మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం ఉంటుందని హామీ ఇచ్చారు. క్రీడా సంఘాలు అందించే సహకారం పట్ల సంఘ ప్రతినిధులను అభినందించారు. బోగస్ సర్టిఫికెట్లను అరికట్టే బాధ్యత పూర్తిగా క్రీడాసంఘాలపైనే ఉందన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ, క్రీడా సంఘాలు ఒకే కుటుంబ సభ్యులన్నారు. క్రీడా రంగాన్ని ప్రగతి పథంలో నడపడానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్యాశాఖకు అనుబంధంగా క్రీడలను అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో క్రీడారంగానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. శాప్ పరిధిలో ఖర్చుపెట్టే ప్రతి రూపాయికి జవాబుదారీగా ఉంటామని, 175 నియోజకవర్గాల్లో గ్రామీణ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు క్రీడారంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్రీడా రంగానికి కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటుదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. క్రీడా సంఘాలకు ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా కార్యచరణ రూపొందిస్తామని మంత్రి తెలిపారు. కార్యక్రమం అనంతరం మంత్రి మండిపల్లిని పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.



# శ్రీవారి చక్రస్నానానికి పకడ్బందీగా ఏర్పాట్లు

## అధికారులకు టీటీడీ ఈఓ ఆదేశం - పుష్కరిణి వద్ద ఏర్పాట్లు పరిశీలన





తిరుమల(చైతన్యరథం): తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 12న నిర్వహించనున్న చక్రస్నానం ఏర్పాట్లపై అధికారులతో కలిసి టీటీడీ ఈఓ జె.శ్యామలరావు గురువారం శ్రీవారి పుష్కరిణిని పరిశీలించారు. ప్రవేశ మార్గాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎస్టీఆర్ఎఫ్, ఎస్టీఆర్ఎఫ్, పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది, శ్రీవారి సేవకులను సమన్వయం చేసుకుని చక్రస్నాన సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వేడుకగా బంగారు గొడుగు ఉత్సవం

శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆనవాయితీగా నిర్వహించే బంగారు గొడుగు ఉత్సవం గురువారం సాయంత్రం తిరుమలలో ఘనంగా జరిగింది. తిరుమల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శుక్రవారం జరిగే శ్రీవారి రథోత్సవాన్ని పురస్కరించుకొని అనాదిగా వస్తున్న ఆచార, సాంప్రదాయాల మేరకు ముందురోజు సాయంత్రం శ్రీవారి కల్యాణకట్ట సిబ్బంది ఆధ్వర్యంలో నూతన ఛత్రస్థాపనాన్ని చేస్తారు. ఇందుకోసం ప్రధాన కల్యాణకట్టలో బంగారు గొడుగుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం టీటీడీ ఈవో జె.శ్యామలరావుకు అప్పగించారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో మీడియాతో మాట్లాడుతూ, తిరుమలలో మొదటి కళ్యాణ కట్టను ఏర్పాటుచేసి యాత్రికులకు తలనీలాలు సమర్పించుకునే వసతి కల్పించిన పంతులు గారి వంశస్థులు వంశపారంపర్యంగా శ్రీవారి రథానికి గొడుగు సమర్పించడం ఎంతో కాలంగా ఆచారంగా వస్తోందన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో ప్రారంభమైన ఈ ఆదారం ఆ తర్వాత మహంతుల పాలనలో కూడా కొనసాగిందని చెప్పారు.

## సూర్య, చంద్రప్రభ వాహనాలపై మలయప్ప స్వామి విహారం

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో 7వ రోజు గురువారం ఉదయం 8 గంటలకు స్వామివారు బద్రి నారాయణుడి అలంకారంలో సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

అనంతరం రాత్రికి స్వామివారు చంద్రప్రభ వాహనంపై భక్తులకు కనువిందు చేశారు. చంద్రప్రభ వాహనంపై స్వామివారి దర్శనం మంచికి, ప్రశాంతతకు, ఆనందానికి సంకేతంగా భక్తులు భావిస్తారు. ఈ వాహన సేవలో తిరుమల పెద్ద జియ్యంగారు, తిరుమల చిన్నజియ్యంగారు, టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీర బ్రహ్మం, సీవీఎస్ఓ శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి పరిశ్రమలు

- వైసీపీ అప్పులు చేస్తే.. మేం పెట్టుబడులు తెస్తున్నాం
- 4 నెలల్లో రూ.60 వేల కోట్లకు పైగా తీసుకొచ్చాం
- ఇదే నిజమైన దసరా పండుగ.. ఇదే సంపద సృష్టి
- జగన్‌రెడ్డి హయాంలో కంపెనీలను తరిమేశారు
- టీడీపీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్



మంగళగిరి(చైతన్యరథం): పెట్టుబడులు, అభివృద్ధి గురించి జగన్‌రెడ్డి ఏనాడూ ఆలోచించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రానికి విదేశీ, స్వదేశీ కంపెనీలు క్యూ కడుతున్నాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు. మంగళగిరి పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం అప్పులు చేసి వెళితే కూటమి ప్రభుత్వం కష్టించి పరిశ్రమలు తెచ్చి పెట్టుబడులు తీసుకువచ్చి ఆదాయం సృష్టించి అప్పులు తీరుస్తోందన్నారు. విన్‌ఫాస్ట్, మోగ్లిక్స్, వెర్మీరెన్ వంటి విదేశీ కంపెనీలు రాష్ట్రంలో పెట్టు బడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖలో టీసీఎస్ కంపెనీ యూనిట్ ఏర్పాటు చేయనుందని చెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాము ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్నామంటూ ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులు మంత్రి లోకేష్‌ను కలిశారు. ఫాక్స్ కాన్, ఆపిల్ ఫోన్ లాంటి కంపెనీల గురించి జగన్‌కు అసలు అవగాహనే లేదు. ఫాక్స్ కాన్ సంస్థ ఐ ఫోన్‌లు తయారీ చేస్తుందని కూడా తెలియదు. ఆయన ఫోన్లే వాడనంటాడు. ఫోన్లు వాడని వారికి ఐ ఫోన్ కంపెనీ గురించి,అవి తయారుచేసే కంపెనీ పెట్టాలని ఆలోచన ఎక్కడి నుంచి వస్తుందని సందేహం వ్యక్తం చేశారు.

### పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్న ప్రముఖ సంస్థలు

2014-19 మధ్యలో సెల్‌కాన్, ఫాక్స్ కాన్ వంటి కంపెనీలను బ్రహ్మాండంగా టీడీపీ ప్రభుత్వం పెట్టింది. ఎలక్ట్రాన్ సిటీకి 1501 ఎకరాలను నాడు టీడీపీ ప్రభుత్వం కేటాయిస్తే జగన్‌రెడ్డి భూ కేటాయింపులను రద్దు చేశాడు. దుబాయ్‌కు చెందిన లులూ సంస్థలకు నాడు టీడీపీ ప్రభుత్వం భూములను కేటాయిస్తే వైసీపీ అధికారంలోకి వచ్చాకవారిని తరిమేశారు. మళ్లీ అదే సంస్థ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నెల్లూరు,తిరుపతిలో పెట్టుబడులు పెడతామని ముందుకొచ్చిందని వివరించారు. గండికోట, అలిపిరి, వైజాగ్, హార్స్‌లీ హిల్స్‌లలో ఐదు నక్షత్రాల హోటళ్లు పెట్టడానికి ఒబెరాయ్ సంస్థ ముందుకొచ్చింది. ప్రఖ్యాతి చెందిన బ్రూక్ ఫీల్డ్ కార్పొరేషన్ సంస్థ పునరుత్పాదక శక్తిని రూ.3 వేల కోట్ల పెట్టుబడులతో విజయవాడలో యూనిట్‌ను విస్తరింపచేయడానికి ముందుకొచ్చింది. 4,500 మంది పనిచేసే హెచ్‌సీఎల్ సంస్థ కూడా తమ సంస్థ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఐటీ సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉంది. అనంతపురంలో సుజ్లాన్ అనే విన్ టర్బైన్ల తయారీ కంపెనీ ఏర్పాటుకు ఆసంస్థతో ఒప్పందం కుదిరింది. రూ.250 కోట్లతో ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ మేనేజ్ మెంట్ ఇనిస్టిట్యూట్‌ను అమరావతిలో నిర్మించనుంది. ముంబాయికి చెందిన టాటా సన్స్, యూనిట్ మాల్ సంస్థ వైజాగ్‌లో పెట్టుబడులు పెట్టనున్నాయి. ఢిల్లీకి చెందిన జైరాజ్ ఇస్పాత్ సజ్జన్ గోయాంకా అనే సంస్థ రెండో యూనిట్‌ను కర్నూలులో విస్తరించనున్నారు.చెన్నైకు చెందిన అపోలో యూనివర్శిటీని రాష్ట్రంలో నెలకొల్పనున్నారు. ఎస్‌ఆర్ ఎం యూనివర్శిటీ వెయ్యి పడకల ఆసుపత్రి, ఏ1 యూనివర్శిటీని అమరావతిలో పెట్టనున్నారు. అమెరికాకు చెందిన గూగుల్ సంస్థ వైజాగ్‌లో యూట్యూబ్ అకాడమీని నెలకొల్పనుంది.సబ్‌స్ట్రేట్ తయారీ కంపెనీ వైజాగ్‌లో ఏ1 మెటీరియల్ తయారీ సంస్థ నెలకొల్పనుంది. గోద్రెజ్,ఆంధ్రా పేపర్, రీసొల్యుట్ ఎలక్ట్రానిక్స్ ఆరియా గ్లోబల్, ఇండియన్ డైజన్ గార్మెంట్స్, మ్యాగ్రిక్స్, వర్మీరన్, ఏపీ మెడ్‌టెక్ జోన్, విన్‌ఫాస్ట్ తదితర సంస్థలు రాష్ట్రానికి రావడానికి ఒప్పందంకుదిరిందని తెలిపారు.

### కేంద్ర నిధులతో అమరావతి, పోలవరం, పారిశ్రామిక పార్కులు

పోలవరం డ్యామ్ నిర్మాణం వేగవంతం కానుంది. అమరావతిలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం కూడా చేయాల్సి ఉంది. కొప్పర్తి, ఓర్వకల్లులో పారిశ్రామిక వాడలు, రైల్వే జోన్, రాష్ట్ర రోడ్లు, అమరావతి ఈస్ట్రన్, వెస్ట్రన్ బైపాస్ రోడ్ల నిర్మాణానికి కూడా ఒప్పందాలు కుదిరాయి. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి ప్రముఖ వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపారు. 2014-19లో మా ప్రభుత్వం హయాంలో మేము ఎస్ ఆర్‌ఎం,వీఐటీ,అమృత్ యూనివర్సిటీలను తీసుకు వస్తే జగన్‌రెడ్డి వాటికి రోడ్లు కూడా వేసిన పాపాన పోలేదు. అమరావతిని జగన్‌రెడ్డి పాడు పెట్టాడు. అమరావతికి కేంద్ర ప్రభుత్వం హామీతో 90శాతం గ్రాంట్లుగా వరల్డ్ బ్యాంకు రూ.15,000 కోట్లు ఇవ్వనుంది. పోలవరానికి రూ.2,500కోట్లు కేంద్రం ఇచ్చింది. కర్నూలు జిల్లా ఓర్వకల్లు, కడప జిల్లా కొప్పర్తి పారి శ్రామిక పార్కులకు రూ.25వేల కోట్లుపెట్టుబడులు,75వేల మంది యువతకు ఉపాధి కల్పించేలా కేంద్రం ఆమోదించింది. మొత్తంగా నాలుగు నెలల్లో రూ.60వేల కోట్లకు పైగా పెట్టుబడులను ఈ మంచి ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇదే నిజమైన విజయదశమి పండుగ.. సంపద సృష్టి అంటే ఇదేనని జగన్ రెడ్డి తెలుసుకోవాలి అని సూచించారు.

# రోత సాక్షిలో కట్టు కథలు, కాకి లెక్కలు!

వరద బాధితుల ప్రభుత్వం సహాయ చర్యలపై జగన్ మీడియా సాక్షి పత్రికలో కట్టుకథలు, కాకి లెక్కలతో విషంగక్కుతూ విషపు రాతలు రాయడం గర్హనీయం. కనీవినీ ఎరుగని వరద బీభత్సానికి అతలాకుతలమైన బాధితులను ఆదుకోవడానికి సీఎం చంద్రబాబు ఎంత శ్రమించారో దేశమంతా చూసింది. కానీ జగన్ రోతపత్రిక మాత్రం బాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలమైదంటూ రోతరాతలు రాస్తుంది. వరద సహాయక చర్యల కోసం కూటమి ప్రభుత్వం చేసిన ఖర్చుల లెక్కలు ప్రజలను నివ్వెర పరుస్తున్నాయని, ప్రభుత్వం ఏకంగా రూ.534 కోట్లను రిలీఫ్ క్యాంప్ కోసం ఖర్చు చేసినట్టు చెప్పడం విస్తుగొలుపుతోందంటూ ఇష్టానుసారం కాకి లెక్కలు, కట్టు కథలతో కూటమి ప్రభుత్వంపై విషంగక్కుతూ విషపు రాతలు రాసింది రోత సాక్షి.

అవినీతి, అబద్ధాలతో పుట్టిన పత్రిక అబద్ధాలతోనే బతుకుతుంది. రాజకీయ ప్రయోజనాల కోసం అవినీతి సొమ్ముతో రూ1246 కోట్ల విలువైన మీడియా సామ్రాజ్యం స్థాపించి గిట్టని ప్రభుత్వం, రాజకీయ పక్షం, పత్రికలపై విషపు రాతలు రాస్తున్నారు. సొంత మీడియాద్వారా కూటమి ప్రభుత్వంపై వక్రీకరణ కథనాలురాయడానికి రెండు మూడు పేజీలు కేటాయిస్తూ నిరాధారారోపణలతో కథనాలు రాస్తున్నారు. నిజాలు దాచి నీచపు రాతలు రాయడం, ప్రత్యర్థులపై విషం చిమ్మడం జగన్ రోత పత్రిక సాక్షికి అలవాటు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్ని మభ్యపెట్టేందుకురాసిన తప్పుడు రాతలే, ఓడిపోయిన తరువాతా అవే అబద్దపు రాతలు రాయడం శోచనీయం. ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా తనరాజకీయ ప్రయోజనాల కోసం మీడియాను ఏర్పాటు చేసుకొని తానేదో ప్రజలను ఉద్ధరిస్తున్నట్లు ప్రచారం చేస్తూ జగన్ రాజకీయ ప్రయోజనం పొందుతున్నారు. పత్రికా విలువలకు తిలోదకాలిచ్చి అరాచక రాతలురాస్తున్నది రోత పత్రిక. వున్నదీ లేనిదీ గాలిపోగేసి విషంగక్కుతూ కథనాలు రాస్తున్నది.సాక్షి పత్రికరాస్తున్న రోతరాతల కింద నిజం కప్పబడింది. ప్రతిఅంశాన్నీ వక్రీకరిస్తూ తమ విధానాలే గొప్పవని, తాము మాత్రమే జనం కోసం అన్నట్లు ప్రజలను నమ్మించడానికి ప్రయత్నిస్తున్నారు.

వరద బాధితులను ఆదుకోవడానికి వచ్చిన విరాళాలు, బాధితులకు అందించిన సాయంలో అవినీతి జరిగిందంటూ జగన్ రోత మీడియా రోత రాయడంచూసి ప్రజలు ఛీ కొడుతున్నారు. కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూలేని విధంగా బాధితులను ఆదుకొని నష్టపరిహారం అందించినా.. జగన్ రోత మీడియా కళ్లకు కనిపించలేదు. సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో స్వయంగా నడుములోతు నీళ్లలో పర్యటించారు.వాహనాలు వెళ్లలేని ప్రాంతాలకు జేసీబీలపై వెళ్లారు. ప్రజల కష్టాలు తెలుసుకొని వారిని ఆదుకొనేందుకు రాత్రి పగలు ఎంత కష్టపడ్డారో దేశమంతా చూసింది. తొమ్మిది రోజులు ఇంటిముఖం చూడకుండా కలక్టరేట్‌లో ఉండి వరద బాధితులను ఆదుకున్నారు. కానీ మాజీ సీఎం జగన్ రెడ్డి మాత్రం ఇలావచ్చి నీళ్లలో ఫొటోలకు పోజులిచ్చి అలా వెళ్లిపోయారు.చుట్టపు చూపుగా ఒకసారి వచ్చి వెళ్లిన జగన్‌రెడ్డికి క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంతెలుస్తాయి. నెల రోజుల వ్యవధిలోనే బాధితులకు పరిహారం అందించడాన్ని, చంద్రబాబుకు మంచిపేరు రావడాన్ని జగన్ రెడ్డి జీర్ణించుకోలేక దొంగసాక్షితో అసత్య ప్రచారం చేయిస్తున్నారు. దిగజారి రోతరాతలు రాస్తున్నారు. స్వతంత్ర భారతదేశంలో ఏరాజకీయ నాయకుడు ఎదుర్కోనన్ని అవినీతి కేసులున్న వ్యక్తి జగన్. న్యాయ ప్రక్రియను అడ్డుకొంటూ.. కోర్టు వాయిదాలకు వెళ్లకుండా తప్పించుకొంటున్న జగన్‌రెడ్డి.. బాబు పాలనపై ఇష్టానుసారం రోతరాతలు రాయడం చూసి గురివిందలు సిగ్గుపడుతున్నాయి. జగన్ హయాంలో ప్రతిపక్షాలను తిట్టినందుకు కూడా రూ.కోట్లలో ప్రజాధనం దుర్వినియోగం చేసారు. ప్రతిపక్ష నేతలను, వారి కుటుంబాలను తిట్టడమే లక్ష్యంగా నెలకు లక్షల్లో వేతనాలిచ్చిన విషయం రోత పత్రికకు తెలియదా?

వైసీపీ హయాంలో గోదావరి వరదల్లో మునిగిపోయిన వారికి రెండు బంగాళా దుంపలు, రెండు టమాటాలు ఇచ్చి జగన్ చేతులు దులుపుకొన్న విషయం ఆ రోత పత్రిక గుర్తు తెచ్చుకోవాలి. సర్వే రాళ్లపై తన బొమ్మ వేసుకోవడానికి జగన్ రూ.700 కోట్లు ఖర్చు చేశారు. రుషికొండ ప్యాలెస్‌కు రూ.600 కోట్లు, పాసు పుస్తకాలపై తన బొమ్మ వేసుకోవడానికి రూ.13 కోట్లు, సొంత పత్రికలో ప్రభుత్వ ప్రకటనలకు రూ.500 కోట్లు, ఇంట్లో ఎగ్‌పఫ్‌లకు రూ.3.5 కోట్లు, తాడేపల్లిలో ప్యాలెస్ విలాసాలకు రూ.15 కోట్లు ఖర్చు చేసినట్టు సమాచారం. దీనికి ఏమి సమాధానం చెబుతుంది రోత పత్రిక? రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులను కలిసేందుకు ఢిల్లీ వెళ్లారు. జగన్ మాత్రం తన స్వప్రయోజనాల కోసం ఢిల్లీ వెళ్లేవారు. చంద్రబాబు ఢిల్లీ వెళ్లినప్పుడల్లా మీడియా సమావేశం ఏర్పాటు చేసి, తన పర్యటనలో సాధించిన విషయాలు వెల్లడించారు. కానీ జగన్ ఏనాడైనా ఢిల్లీలో సాధించిన అంశాలు వెల్లడించారా? గత ఐదేళ్లలో 29సార్లు ఢిల్లీ వెళ్లారు. వెళ్లిన ప్రతిసారీ అవే అభ్యర్థనలతో తేదీలు మార్చి అవే ప్రకటనలు విడుదల చేస్తూ ప్రజలను మభ్యపెట్టడం తప్ప ఏమి సాధించారు? ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ శూన్య హస్తాలతో తిరిగి రావడం తప్ప.. ఏరోజూ తాను రాష్ట్రానికి ఇది సాధించుకొచ్చానని జగన్ గర్వంగా చెప్పుకొన్న పరిస్థితి ఉందా? జగన్ సొంత ప్రయోజనాలు చూసుకున్నారే తప్ప, రాష్ట్ర, ప్రజా ప్రయోజనాలకు సంభందించిన అంశాలు ఒక్కటీ సాధించలేదు. తుఫానుకి నష్టపోయిన రైతులను పరామర్శించడానికి వెళ్ళి నీరున్న పొలంలోకి దిగి పంటలను పరిశీలించకుండా.. నష్టాన్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించారు. తుఫాను బాధిత రైతుల పరామర్శకు వెళ్లిన జగన్.. హెలిప్యాడ్‌లో రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలికించుకొన్నారు. ఇప్పుడు వరదలతో రాష్ట్రం అతలాకుతలమైతే.. జగన్‌రెడ్డి అడ్రస్ ఎక్కడా కనిపించలేదు. కానీ రోత మీడియా మాత్రం వికృతంగా విషపు రాతలు రాస్తుంది. బురద రాజకీయం చేసి బతకాలనుకోవడం వైసీపీ గతిమాలిన రాజకీయాలకు నిదర్శనం. రోత పేపర్ ఎన్ని రోతలు రాసినా ఆపద సమయంలో అండగా నిలబడి ఆదుకున్నది ఎవరో ప్రజలు గ్రహించలేనంత అమాయకులు కాదు. ప్రజలు ఛీ కొట్టినా బుద్ధి మారక పోవడం జగన్ తరహా రాజకీయం.

- నీరుకొండ ప్రసాద్

సమాజంలో విద్వేషాలు పెంచేలా

# సాక్షి కథనాలు

- పోలీసులకు న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ ఫిర్యాదు
- తప్పుడు కథనాలపై చర్యలు తీసుకోవాలని వినతి



విజయవాడ (చైతన్యరథం): సాక్షి పత్రికలో ప్రచురిస్తున్న కథనాలు ప్రజల మధ్య శత్రుత్వం, ద్వేషాలు పెంచేలా ఉన్నాయని విజయవాడకు చెందిన న్యాయవాది గూడపాటి లక్ష్మీ నారాయణ విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆ పత్రికపై చర్యలు తీసుకోవాలంటూ విజయవాడలోని పటమట పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. ఈ నెల 8వ తేదీన సాక్షి దినపత్రికలో "బాబు జమానా అవినీతి ఖజానా- ముంపులోనే మేసేశారు" శీర్షికతో ప్రచురించిన కథనం పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉందన్నారు. సమాజంలో వివిధ వర్గాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి అల్లర్లను ప్రేరేపించే ఉద్దేశ్యంతో తప్పుడు కథనాన్ని ప్రచురించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రశాంతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్లర్లకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అందుకోసం సాక్షి వార్తా పత్రికలో అడ్డగోలు కథనాలు వండి వారుస్తూ.. ప్రజలను రెచ్చ కొడుతున్నారన్నారు. పూర్తి అబద్ధాలు, అసత్యాలతో, విద్వేషాలు సృష్టిస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై చర్యలు తీసుకుంటే.. మరొకరు ఈ తప్పు చేయకుండా ఉంటారని స్పష్టం చేశారు. ఈ ఫిర్యాదును పరిశీలించి సాక్షి పత్రికపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాది గూడపాటి లక్ష్మీ నారాయణ కోరారు.

# ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు.. అమరనాథ్‌గౌడ్ హత్య కేసు



- డీజీపీకి హోంమంత్రి అనిత ఆదేశం
- న్యాయం చేస్తానంటూ కుటుంబానికి హామీ

అమరావతి (చైతన్య రథం): గత ప్రభుత్వ హయాంలో దారుణహత్యకు గురైన మైనర్ ఉప్పాల అమర్‌నాథ్ కుటుంబానికి న్యాయం చేస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత హామీ ఇచ్చారు. తన సోదరిని వేధించవద్దని వారించిన కారణంగా బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలేనికి చెందిన 16 ఏళ్ల అమర్‌నాథ్‌ని గతేడాది పెట్రోల్ పోసి నిప్పంటించారంటూ బాధిత కుటుంబం, గౌడ సేన నాయకులు హోంమంత్రిని కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు బదిలీచేసి వేగంగా దర్యాప్తు చేయాలని, నిందితులకు శిక్షపడేలా చూడాలంటూ గురువారం సచివాలయంలో వినతిపత్రం సమర్పించారు. నిందితులకు బెయిల్ రద్దు చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారన్న కోపంతో.. మృతుడి తల్లినీ బెదిరించిన పరిణామాలను హోంమంత్రికి వివరించారు. ఎన్నికలకుముందు తెలుగుదేశం జయహో బీసీ సభల్లో నారా లోకేష్ తమకు న్యాయం చేస్తామని ప్రకటించిన విషయాన్ని గౌడ సంఘం గుర్తుచేసింది. ఘటన జరిగిన సమయంలో అమర్‌నాథ్ కుటుంబాన్ని పరామర్శించిన చంద్రబాబు సైతం.. అండగా నిలబడతామని హామీ ఇచ్చిన విషయాన్నీ గుర్తు చేశారు. తక్షణం స్పందించిన హోంమంత్రి.. అమర్‌నాథ్ హత్య కేసును ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు బదిలీ చేసి వేగంగా దర్యాప్తు చేయాలని డీజీపీ ద్వారకాతిరుమలరావును ఆదేశించారు. నిందితులకు చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బాధిత కుటుంబసభ్యులు, జై గౌడ సేన జాతీయ అధ్యక్షులు మోర్ల ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

---

ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల

## విజ్ఞప్తికి కేంద్రం నో

- తెలంగాణలో కొనసాగించాలన్న అభ్యర్థనకు తిరస్కృతి
- ఏపీకి వెళ్లాలని 11 మంది అధికారులకు ఆదేశాలు

ఢిల్లీ: తెలంగాణలోనే కొనసాగించాలన్న పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను కేంద్రం తోసిపుచ్చింది. ఆమ్రపాలి, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, వాణీ ప్రసాద్, మల్లెల ప్రశాంతి, అంజనీకుమార్, అభిషేక్ మహంతి, తదితర అధికారులు తమను తెలంగాణకు కేటాయించాలని కేంద్రాన్ని కోరారు. కానీ వారి విజ్ఞప్తిని తిరస్కరించిన కేంద్రం... ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాలని వారికి ఆదేశాలు జారీ చేసింది.

ప్రస్తుతం ఆమ్రపాలి కాటా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, రొనాల్డ్ రోస్ విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. వారితో పాటు వాణీ ప్రసాద్, వాకాటి కరుణ, మల్లెల ప్రశాంతితో పాటు పలువురు అధికారులను ఏపీ కేడర్‌కు కేటాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

మొత్తం 11 మంది అధికారులు తెలంగాణ కేడర్ కావాలంటూ కేంద్రాన్ని కోరారు. కానీ వారి విజ్ఞప్తిని తిరస్కరించింది. అధికారులు అందరూ సొంత రాష్ట్రంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు ఐఏఎస్ అధికారుల పేరుతో లేఖను రాస్తూ... వాటి కాపీలను తెలంగాణ, ఏపీ చీఫ్ సెక్రటరీలకు కేంద్రం పంపించింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో అధికారులను ఏపీ, తెలంగాణలకు కేంద్రం సర్దుబాటు చేసింది. అయితే వారిలో కొందరు మాత్రం అభ్యంతరాలను వ్యక్తం చేశారు. వివిధ కారణాలను చూపిస్తూ తమను తెలంగాణ కేడరు మార్చాలని కోరారు. ఇదే విషయంపై గతంలో క్యాట్‌ను కూడా ఆశ్రయించారు. వారి అభ్యర్థనను అంగీకరించిన క్యాట్.. వారికి అనుకూలంగా తీర్పునిచ్చింది. క్యాట్ తీర్పును వ్యతిరేకిస్తూ తెలంగాణ హైకోర్టులో కేంద్రం పిటిషన్ దాఖలు చేసింది.

గత మార్చి నెలలో దీనిపై విచారణ చేపట్టిన తెలంగాణ హైకోర్టు.. అభ్యర్థనలను మరోసారి పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశం ప్రకారం.. అభ్యంతరాల పరిశీలనకు విశ్రాంత ఐఏఎస్ అధికారి దీపక్‌ను కేంద్రం నియమించింది. ఆయన ఇచ్చిన నివేదిక ప్రకారం.. అధికారుల అభ్యర్థనలను తోసిపుచ్చుతూ తాజాగా నిర్ణయం తీసుకుంది.

## క్రీడా మంత్రి చేతులమీదుగా విజేతలకు పతకాలు

-ఉత్సాహంగా ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నీ




విజయవాడ (చైతన్య రథం): యోనెక్స్ సన్‌రైస్ కాలగార నాగబాబు మెమోరియల్ నిర్వహించిన ఆల్ ఇండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ -22024 విజేతలకు క్రీడామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పతకాలు, సర్టిఫికెట్లను అందచేశారు. చెన్నుపాటి రామకోటయ్య మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మండపల్లి..అండర్ 16 -17టీంలకు జరిగిన మ్యాచ్‌లను వీక్షించారు.అనంతరం విజేతలకు శాప్ ఛైర్మన్ రవి నాయుడుతో కలిసి మంత్రి మండిపల్లి పతకాలు, సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు -మంత్రిని,శాప్‌ఛైర్మన్‌ను ఘనంగాసన్మానించారు.

## అద్వితీయం.. ప్రకృతి సేద్యం!



- సన్న చిన్నకారు రైతుల జీవితాల్లో కొత్త వెలుగు
- స్టడీ టూర్‌లో నీతి ఆయోగ్ బృందం ప్రశంశ

అత్కూరు (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికార సంస్థ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి సేద్యం (ఏపీసీఎన్ఎఫ్) పేరిట అమలు చేస్తున్న వ్యవసాయ విధానాలు అద్వితీయం, ఆదర్శనీయమని నీతిఆయోగ్ గౌరవ సభ్యుడు ప్రొఫెసర్ రమేష్‌చంద్ ప్రశంసించారు. ప్రత్యేకించి చిన్న సన్నకారు రైతుల జీవనోపాధిని మార్చడానికి ఆర్‌వైఎస్ఎస్ చేస్తున్న కృషిపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రెండురోజుల్లో ఏపీసీఎన్ఎఫ్ విజయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఆసక్తిని కనబర్చారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలపై సంపూర్ణ అవగాహన కోసం నీతి ఆయోగ్ గౌరవ సభ్యులు ప్రొఫెసర్ రమేష్ చంద్ నేతృత్వంలో 8మంది సభ్యులతో కూడిన బృందం గురువారం ఏలూరు, కృష్ణా జిల్లాలలో పర్యటించింది. తొలుత కృష్ణా జిల్లాలోని ఉంగుటూరు మండలం అత్కూరులోని స్వర్ణ భారత్ ట్రస్ట్ శిక్షణ భవనంలో రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ టి విజయ కుమార్.. బృంద సభ్యులకు ఏపీసీఎన్ఎఫ్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయ ఆవశ్యకత, సార్వత్రిక సూత్రాలు, అమలుతీరు, లక్ష్యాలు, విధానాలు తదితర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా విజయ కుమార్ మాట్లాడుతూ -రాష్ట్రంలో 2016లో 40 వేలమంది రైతులతో మొదలైన ప్రకృతి వ్యవసాయం ఇప్పటికి 10 లక్షల మంది రైతులకు విస్తరించిందన్నారు. ప్రభుత్వాలతోపాటు అజీమ్ ప్రేమజీ, కో ఇంపాక్ట్, కేఎఫ్‌డబ్ల్యు తదితర సంస్థల మద్దతుతో కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. 2018లో 11మందితో మొదలైన పిఎండీఎస్ (ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) ప్రస్తుతం వేల ఎకరాలకు విస్తరించిందన్నారు. ఏ గ్రేడ్, ఎటీఎం మోడల్స్ ద్వారా అంతర పంటలను ప్రోత్సహిస్తూ ప్రకృతి వ్యవసాయంలో రైతులకు అదనపు ఆదాయం వచ్చేలా చేస్తున్నామని వివరించారు.

బృందసభ్యుల్లో ఒకరైన వ్యవసాయ, రైతుసంక్షేమ మంత్రిత్వశాఖ కమిషనర్ ప్రవీణ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ 365 రోజుల గ్రీన్‌కవర్, ఆదాయ ఉత్పత్తి, కార్మిక అవసరాలు, దిగుబడివంటి క్లిష్టమైన అంశాలను వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను బలోపేతం చేయడానికి జీవామృతం, ఘనజీవామృతం వంటి జీవ ఉద్దీపనలపై మరింత పరిశోధన చేయాల్సిన అవసరముందన్నారు. ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిపై ఐ కార్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సురేష్ కుమార్ చౌదరి ఆసక్తి కనబర్చారు. కరవు ప్రాంతమైన అనంతపురంలో ఈ విధానం ఆరంభించడం విశేషమన్నారు. అక్కడి ఆవిష్కరణలతో రాష్ట్రవ్యాప్తంగా రైతులను అనుసంధానించేందుకు మరిన్ని పరిశోధనలు జరగాలని ఆకాంక్షించారు.

ఐ కార్ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ రాజ్బీర్‌సింగ్ -ప్రకృతి వ్యవసాయంలో సాధిస్తున్న విజయాలను ఆమోదిస్తూ రాష్ట్రంలో గమనించిన పంటల వైవిధ్యతను ప్రశంసించారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మింగ్ సిస్టమ్స్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ రైతులతో సంభాషించడానికి ఆసక్తిని ప్రదర్శిస్తూ సైన్స్, ప్రకృతి వ్యవస్థాయం ఏకీకరణ గురించి, ముఖ్యంగా తెగుళ్ల నిర్వహణలో పంటల వైవిధ్యం పాత్ర గురించి మరింత తెలుసుకోవడానికి ఆసక్తి కనబర్చారు.

నీతి ఆయోగ్ ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ నీలం పటేల్ ఆహార భద్రత ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ -బొటానికల్ ఎక్స్ట్రాక్ట్‌లో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు, బయో ఎరువుల పరీక్షలను మెరుగుపరచడానికి రాష్ట్రాన్ని ప్రోత్సహించడం, సరైన మోతాదు పరీక్షను నిర్ధారించడంపై చర్చించారు. ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఆర్ శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ స్థిరమైన ప్రకృతి వ్యవసాయ పద్ధతులను మరింత పరిశోధించడం, విద్యాపరమైన ప్రయత్నాలద్వారా వాటి అభివృద్ధికి తోడ్పడాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. నీతి ఆయోగ్ వ్యవసాయం, అనుబంధ రంగాల నిపుణులు పరేమల్ బనాఫర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని అభ్యసిస్తున్న రైతులకు మార్కెట్ సౌకర్యాలు కల్పించడం, విస్తరణపై మరింత మద్దతు కల్పించాల్సిన అవసరాన్ని విశ్లేషించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యానవన, మత్స్య శాఖ ముఖ్య కార్యదర్శి బాబు ఏ, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్ ఢిల్లీరావు, రాష్ట్ర ఉద్యానవన శాఖ డైరెక్టర్ ఎస్ శ్రీనివాసరావు, ఏపీసీఎన్ఎఫ్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎస్ పద్మావతి, రైతు సాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి రామారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శామ్యూల్ ఆనంద్‌తో పాటు ఇతర సీనియర్ అధికారులు డాక్టర్ డీవీ రాయుడు, గోపీచంద్, జాకీర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ పత్రికలో రోత రాతలు

వరద బాధితులకు రూపాయి సాయం విదల్చకపోగా రోత పత్రికలో వరద సాయంపై అసత్య కథనాలతో ప్రభుత్వంపై విషప్రచారం చేయిస్తూ శునకానందం పొందుతున్నాడు జగన్‌రెడ్డి. విపత్తు సమయంలో సీఎం చంద్రబాబు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి 10 రోజులు రేయింబవళ్లు శ్రమించి బాధితులు కోలుకునే వరకు ఏ విధంగా కష్టపడ్డారో ప్రపం చం మొత్తం చూసింది. వరద ముంపులో ఉన్న లక్షల మందికి భోజనం, తాగునీరు, పాలు, పండ్లు, నిత్యావసరాలు అందించడమే కాకుండా రికార్డు స్థాయిలో వరద నష్టపరిహారం అందించి వారి మన్ననలు పొందారు. ఫేక్ రెడ్డి మాత్రం బాధితులకు ఎటువంటి సాయ మందించకపోగా ఫొటోలకు ఫోజులిచ్చి అధికార పార్టీపై బురదజల్లే పని పెట్టుకున్నాడు. అది అటుంచితే రూ.కోటి సాయం ఇస్తానని ప్రకటించి ఇవ్వకుండా వరద బాధితులను మోసం చేసింది కాక తన రోత పత్రికలో వరద సాయంలో రూ.534 కోట్లు బొక్కేశారని సిగ్గులేని రాతలు రాయిస్తూ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయడం ఆయన సైకో చేష్టలకు నిదర్శనం. ఐదేళ్ల పాలనలో ప్రజలు కష్టాల్లో ఉంటే తాడేపల్లి కొంప దాటి ఏనాడూ బయట కు రాని ఆయన తన హయాంలో వరద బాధితులను పరామర్శించిన దాఖలాలు లేవు. రోత పత్రికలో నిస్సిగ్గుగా అసత్య కథనాలతో విషప్రచారం చేయిస్తున్న జగన్‌రెడ్డి అండ్ కో వైసీపీ దగాకోర్ ముఠా వరద సాయమందించలేదంటూ విజయవాడలో పేటీఎం కూలీలతో ధర్నా చేయించడాన్ని నగర ప్రజలతో పాటు వరద బాధితులే ఛీకొడుతున్నారు. వారు ధర్నా చేయాల్సింది తాడేపల్లి ప్యాలెస్ ముందు.. మేము ఇచ్చిన డబ్బులు ఎక్కడ? రూ.కోటి సా యం ఎక్కడ? అని జగన్‌రెడ్డిని నిలదీయాలి. ప్రకటించిన రూ.కోటి సాయం ఇవ్వకపోగా తాడేపల్లి ప్యాలెస్ సాక్షిగా వరద బాధితులకు సాయమంటూ వైసీపీ నేతలు, కార్యకర్తలు, ప్రజల నుంచి వసూళ్ల పేరిట దండుకోవడం కన్నా నీచం ఇంకేముంటుంది.

### తాడేపల్లి ప్యాలెస్‌లో దండుకున్న డబ్బుకు లెక్కలేవి?

ఐదేళ్ల పాలనలో గోదావరి వరదలు, అన్నమయ్య డ్యామ్ కొట్టుకు పోయి వరదలకు నష్టపోయిన బాధితులకు తూతూ మంత్రంగా రూ.2 వేలు సాయం, నాలుగు టామెటాలు, నాలుగు బంగాళాదుంపలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. మొన్న వరదలప్పుడు కోటి సాయం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. వేల కోట్లు దిగమింగి ఊరుకో ప్యాలెస్ కట్టుకున్న జగన్‌రెడ్డి ఇస్తానన్న కోటి కూడా వ్యక్తిగతంగా కాకుండా పార్టీ తరపున సాయం చేస్తానని ప్రకటించారు. మళ్లీ తాడేపల్లి ప్యాలెస్‌లో నాయకుల నుంచి చెక్కులు తీసుకున్నా రు..వచ్చిన డబ్బంతా ఏమి చేశారు? వరద బాధితులకు సాయమంటూ వసూలు చేసిన డబ్బును బొక్కేసింది కాక రోత పత్రికలో ప్రభుత్వంపై ఫేక్ ప్రచారమా? చంద్రబాబు పిలుపుతో దాతలు ఇచ్చిన ప్రతి రూపాయికి పారదర్శకంగా ప్రతిరోజూ పత్రికలకు ప్రకటన ద్వారా వెల్లడించారు. మరి జగన్‌రెడ్డి వరద సాయమంటూ దండుకున్న డబ్బులకు లెక్కలు చెప్పారా? దీనిని బట్టి వరద సాయం పేరుతో వేల కోట్లు మింగుతున్నావ్ అని రాష్ట్ర ప్రజ లకు అర్థమవుతోంది.

### వరద సాయంపై రోత రాతలా?

విజయవాడ వరదల్లో నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం రూ.203.3 కోట్లు వరద బాధితులకు ఖర్చు చేస్తే రోత పత్రికలో మాత్రం రూ.534 కోట్లు బొక్కేశారంటూ రోత పత్రికలో రోత రాతలు రాయించారు. భోజన ప్యాకెట్లకు రూ.57.45 కోట్లు ఖర్చు చేస్తే రూ.368 కోట్లు మింగేశారని ప్రచారం చేయించడం సిగ్గుచేటు. అగ్గిపెట్టె, కొవ్వొత్తుల కోసం రూ.23 లక్షలు ఖర్చు చేస్తే రూ.23 కోట్లు ఖర్చు చేసినట్లుగా, మంచినీళ్ల బాటిళ్లకు రూ.11.22 కోట్లు ఖర్చు చేస్తే రూ.26 కోట్లు ఖర్చు చేసినట్లుగా, శానిటేషన్‌కు రూ.18.34 కోట్లు ఖర్చు చేస్తే రూ.51 కోట్లు దోచేశారని, నిత్యావసరాల కోసం రూ.60 కోట్లు ఖర్చు చేస్తే 61.28 కోట్లు ఖర్చు చేసినట్లు నిస్సిగ్గుగా దుష్ప్రచారం చేయించడం సిగ్గుమాలిన చర్య.

### రూ.4878 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం

ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో విలాసాలకు, ప్రచార ఆర్భాటాలకు రూ.4832 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు.. ఎగ్ పఫ్‌లకు రూ.3.5 కోట్లు, సచివాలయాలకు, బిల్డింగ్‌లకు ప్రచార పిచ్చితో రంగులకు రూ.3 వేల కోట్లు, సర్వే రాళ్లపై జగన్‌రెడ్డి బొమ్మ కోసం రూ.700 కోట్లు, రుషికొండపై ప్యాలెస్‌కు రూ.600 కోట్లు, సాక్షి ప్రకటనలకు రూ.500 కోట్లు, పాస్ పుస్తకాలపై జగన్ రెడ్డి బొమ్మలకు రూ.13 కోట్లు, తాడేపల్లిలో నీ లగ్జరీ కోసం రూ.15 కోట్లు, మద్యం షాపులో ఎలుకలు పట్టడానికి కోటిన్నర, జగన్‌రెడ్డి వ్యక్తిగత పర్యటనలు, విలాసాలకు ఇలా మొత్తం ఖర్చు రూ.4,878 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు. నేడు కూటమి ప్రభుత్వం మంచి చేస్తుంటే తప్పుడు రాతలు రాయి స్తూ నిందలు వేయడం సిగ్గుచేటు. అధికారం పోయినా బుద్ధి మార్చుకోకుండా కుక్కతోక వంకర చందంగా చంద్రబాబుపై రోత రాతలు రాయిస్తూ జగన్‌రెడ్డి అండ్ కో వైసీపీ దగా కోర్ ముఠా చేయిస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.

- ఎం.ఎలీషాబాబు,
అనలిస్ట్



**విజయవాడ వరద బాధితులకు ఇప్పటి వరకు అయిన మొత్తం ఖర్చు రూ.203 కోట్లు అయితే...**
**రూ.534 కోట్లు అవినీతి ఎలా జరిగిందో సమాధానం చెప్పగలవా జగన్‌రెడ్డీ...**

| నెం. | సాక్షి కొన్ని అబద్ధపు రాతలు | ప్రభుత్వ నిప్పులాంటి నిజాలు |
|---|---|---|
| 1. అసలు పెట్టని భోజనాల ఖర్చు | రూ.368 కోట్లు | రూ.57.4 కోట్లు |
| 2. పంచని అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులు | రూ.23 కోట్లు | రూ.23 లక్షలు |
| 3. మంచినీళ్ల బాటిళ్లకు | రూ.26 కోట్లు | రూ.11.22 కోట్లు |
| 4. శానిటేషన్ & డెబ్రీ క్లీనింగ్ | రూ.51 కోట్లు | రూ.18.34 కోట్లు |
| 5. నిత్యావసర సరుకులు పంపిణీ ఖర్చు | రూ.61.28 కోట్లు | రూ.63 కోట్లు |

## సాయంలో చంద్రన్నకు, జగన్‌కు వ్యత్యాసం

| సాయం | టీడీపీ హయాంలో | వైసీపీ హయాంలో |
|---|---|---|
| హెక్టార్ కి | రూ. 25,000 | రూ. 15,000 |
| నీటమునిగిన ఇళ్లకి | రూ.25,000 | రూ.2,000 - రూ.4,000 |
| నిత్యావసర వస్తువులు | 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, కిలో కందిపప్పు, ఇలా ఆరు రకాల నిత్యావసర వస్తువులు | 5 కేజీల బియ్యం, 50గ్రా.. కందిపప్పు, 4 బంగాళాదుంపలు, 4 టమోటాలు |
| ఎంఎస్ ఎంఈలకు | రూ.50 వేల నుంచి 1.50 లక్షలు | ఎటువంటి పరిహారం ఇవ్వలేదు |
| చేనేత కార్మికులు | రూ.25 వేలు | రూ.10 వేలు |
| తోపుడు బండ్లు | దెబ్బతిన్న స్థానంలో కొత్తవి | ఎటువంటి పరిహారం లేదు |
| ద్విచక్రవాహనాలకు | రూ.3 వేల | ఎటువంటి పరిహారంలేదు |
| ఆటోలకు | రూ.10 వేలు | ఎటువంటి పరిహారంలేదు |

## జగన్ జల్సాలు...
## కోట్లాది రూపాయలతో విలాసాలు..

| జల్సాలు | ఖర్చు |
|---|---|
| సచివాలయాలకు వైసీపీ రంగులు వేసేందుకు, తొలగించేందుకు | రూ.3,000 కోట్లు |
| సర్వేరాళ్ల మీద జగన్ ఫోటోలకు ఖర్చు | రూ.700 కోట్లు |
| రుషికొండపై విలాసవంతమైన భవన నిర్మాణం | రూ.600 కోట్లు |
| ఐదేళ్లలో సాక్షి దినపత్రికకు ప్రకటనల చాటున దోచిపెట్టింది | రూ.500 కోట్లు |
| పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలు | రూ.13 కోట్లు |
| ఐదేళ్లలో తాడేపల్లి ప్యాలెస్ కోసం ప్రభుత్వ ఖర్చులు | రూ.15.25 కోట్లు |
| జగన్ జమానాలో ఎగ్ పఫ్‌లు తినడానికి అయిన ఖర్చు | రూ.3.6 కోట్లు |
| మద్యం షాపుల్లో ఎలుకలు పట్టడానికి అయిన ఖర్చు | రూ.1.36 కోట్లు |
| జగన్ ఫ్యామిలీతో పర్సనల్ టూర్ ఖర్చు | రూ.22.52 లక్షలు |
| ప్యాలెస్‌లో తాత్కాలిక పనుల ఖర్చు | రూ.22.50 లక్షలు |
| మొత్తం | రూ.4,878.23 కోట్లు |

# వరద సాయం రూ.203 కోట్లయితే రూ.534 కోట్ల దోపిడీ ఎలా?

◆నోటికొచ్చినట్లు అబద్ధాలు చెబుతున్న వైసీపీ

◆మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

◆బొల్లాపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరు



వినుకొండ (చైతన్యరథం): ఇటీవల విజయవాడ వరద బాధితులను ఆదుకోవడానికి ప్రభుత్వం ఖర్చు చేసిందే రూ.203 కోట్లు అయితే రూ.534 కోట్ల దోపిడీ ఎలా సాధ్యమో చెప్పాలని జగన్‌రెడ్డి, వైసీపీ నేతల్ని వినుకొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు. విజయవాడ వరద బాధితుల్ని ఆదుకోవడానికి ఏమాత్రం చేతులు రాని జగన్ సాయంపై మాత్రం పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు అభివృద్ధి నివేదికలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలపై చర్చించి శాఖల వారీగా అధికారులందరికీ ఎమ్మెల్యే జీవీ దిశానిర్దేశం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలసి పనిచేసి బొల్లాపల్లి మండలాభివృద్ధికి తోడ్పాడాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచించారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలు వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జీవీ ఆంజనేయులు... కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిందిపోయి జగన్ ఈ దుర్మార్గపు దుష్ప్రచారాలు ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్లు దోచుకున్న జగన్‌రెడ్డి రూ.కోటి విరాళం ప్రకటించడమే ప్రజలకు విడ్డూరంగా కనిపించిందని, ప్రకటించిన విరాళంలో రూపాయి కూడా ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. విపక్షంగా జగన్ ఎన్ని తప్పుడు ఆరోపణలు చేస్తున్నా కూటమి ప్రభుత్వం మాత్రం అభివృద్ధిపైనే దృష్టి పెట్టి పని చేస్తోందన్నారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఈ నెల 14 నుంచి 20 వరకు పండగ వాతావరణంలో పల్లె పండగ నిర్వహించబోతున్నామన్నారు. సిమెంట్ రహదారులు వేయడం, డ్రైనేజీలు నిర్మాణం చేస్తామన్నారు. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, అభివృద్ధి జరగాలన్నా చంద్రబాబు పాలనలోనే సాధ్యమవుతుందన్నారు. గత తెదేపా ప్రభుత్వంలో 500కిపైగా జనాభా ఉన్న తండాలను చంద్రబాబు పంచాయతీలు చేసి మాట నిలబెట్టుకున్నారని, వినుకొండ నియోజకవర్గంలో 11 తండాలను కొత్త పంచాయతీలుగా చేశారన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ఒక్క తండాలో కూడా సీసీ రహదారులు గానీ డ్రైనేజీలు గానీ కొత్తగా రోడ్లు వేసిన పాపాన పోలేదన్నారు. ప్రజలను అన్నివిధాల మోసం చేశారు కాబట్టే ప్రజలు ఎన్డీఏ కూటమికి 93% సీట్లు కట్టబెట్టారని, ప్రజాతీర్పును గౌరవించకుండా ఈవీఎంల్లో మోసం జరిగిందని మాట్లాడటం ఏంటని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో తను ఎలా గెలిచాడని, ఏం మాట్లాడాడో మరిచిపోతే ఎలా? అని, ఆనాడు ఈవీఎంల గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఓడిపోయేసరికి ఇప్పుడు ఈవీఎంలు గుర్తొచ్చాయా? అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను తెగమింగారని, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎక్కడా రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. ఒక్కఛాన్స్ అన్న మాటకు ప్రజలు ఎంతో నమ్మకంతో అధికారం ఇస్తే వైకాపాను జీవితకాలం లేవకుండా చేసింది జగనే అని, జగన్ రెడ్డి ఆంధ్రాలో పార్టీ దుకాణం మూసేసి ఏ పాకిస్థాన్‌లో, అఫ్ఘనిస్థాన్‌లో పోటీ చేస్తే మేలన్నారు. రాష్ట్రంలో జగన్‌రెడ్డిని ఎవరూ నమ్మేపరిస్థితి లేదన్నారు. జగన్‌రెడ్డి, ఆయన పార్టీ కథ ఆంధ్రప్రదేశ్‌లో ముగిసిన అధ్యాయమన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు జరపాల గోవింద నాయక్, నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, దాసరి కోటేశ్వరరావు, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, ఎలిసెట్టి రంగయ్య పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమవ్వడం కోసమే 'మీ తోనే నేను – మీ వెంటే నేను'

◆మిర్చియార్డ్ మహిళా కార్మికులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖాముఖి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ ప్రజలను నేరుగా మమేకం అవ్వటం కోసం మీ తోనే నేను - మీ వెంటే నేను అనే కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి వెళ్తున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం గుంటూరు 29వ డివిజన్ రామిరెడ్డి నగర్, జూట్ మిల్ కాలని, భవానిపురంలో ఎమ్మెల్యే నేతృత్వంలో స్పెషల్ సానిటరీ డ్రైవ్ నిర్వహించారు. సుమారు 40 మంది పారిశుధ్య కార్మికులు, అధికారులు ఈ డ్రైవ్‌లో పాల్గొని ఈ 3 ప్రాంతాలలో పూర్తిగా కాలవలల్లో మురుగు, సిల్ట్, చెత్తను పూర్తిగా తొలగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడుతూ... మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను కాలువల్లో, రోడ్ల మీద పడవేయకుండా చెత్త బుట్టలో మాత్రమే వేయాలని కోరారు. అదేవిధంగా పరిశుభ్రత ఉండాలంటే అది ప్రజలు, అధికారులు సమన్వయమంతోనే సాధ్యమని, చెత్త, కాలువల్లో పుడిక తీయించటానికి ఒక ఎమ్మెల్యేను అయిన తానూ స్వయంగా రావటం బాధాకరమన్నారు. ఇక నుండి ప్రతి రోజు సచివాలయ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో ఉండి, సానిటరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. ప్రధానంగా రామిరెడ్డి నగర్ ఎక్స్టెన్షన్ లో రోడ్లు, సైడ్ కాలవలు, కరెంట్ పోల్స్ కావాలని కోరారు. గత పాలకులు తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి తమకు కావాల్సిన కనీస సదుపాయాలు కుడా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేయాగా, వీటి పరిష్కారానికి కావాల్సిన అనుమతులు, నిధుల అంచనా తదితర అంశాలను తానూ పరిసిలిస్తానని ఎమ్మెల్యే హామినిచ్చారు. అదే మాదిరిగా మిర్చియార్డ్ మహిళా కార్మికులతో మాట్లాడారు. భవానిపురం వంటి ప్రాంతాల్లో అనేక మంది మహిళలు ఉపాధి కోసం వస్తుంటారని, మహిళలకు కనీస సదుపాయాలు అయిన మరుగుదొడ్లు కుడా యాజమాన్యం ఏర్పాటు చేయటం లేదని మహిళ కార్మికులు ఆవేదన వ్యక్తం చేయగా, యాజమాన్యం ఎట్టి పరిస్థితిలో మహిళా కార్మికులకు కల్పించవలసిన కనీస సదుపాయాలయిన మరుగుదొడ్లు నిర్మించి తీరాల్సిందేనని ఎమ్మెల్యే తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ సుభాని, హనుమంతరావు, పసుపులేటి నరసింహారావు, పిన్నబోయిన శివ, భాస్కర్, రామ్ ప్రసాద్, ఒర్సు శ్రీను, మీనాక్షి, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.



# తలసీమియాతో బాధపడుతున్న చిన్నారికి రూ.10 లక్షల సాయం

◆చిన్నారి తల్లిదండ్రులకు రూ.10 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): తలసీమియాతో బాధపడుతున్న చిన్నారి వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వం తరపున రూ.10 లక్షల సాయం అందించారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఆ మొత్తం చెక్కును గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. చిలకలూరిపేట పట్టణానికే చెందిన దూపాటి రవిబాబు, రోజారాణి దంపతుల కుమార్తె విజయకుమారి కొంతకాలంగా తలసీమియాతో బాధపడుతుంది. ఆ విషయం స్థానిక నాయకులు ప్రత్తిపాటి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించారు. అందుకు సంబంధించిన చెక్కును చిన్నారి కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయనిధి పాత్ర వెలకట్టలేనిది అన్నారు. కష్టంలో ఉన్నామని అని ఎవరైనా అర్జీ పెట్టుకుంటే చాలు మానవత్వంతో స్పందించి సహాయం చేస్తున్న సీఎం చంద్రబాబుకు ప్రత్తిపాటి పుల్లారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గిరిజన ద్రోహి జగన్ రెడ్డి

◆మండిపడ్డ టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.ధారునాయక్

విజయవాడ (చైతన్యరథం): గిరిజన ద్రోహి జగన్ రెడ్డి అని... గత ఐదేళ్లలో గిరిజనులకు పూర్తిగా అన్యాయం చేశారని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం. ధారునాయక్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వంలో గిరిజనులకు సంబంధించిన 16 సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా కేంద్రం నుంచి వచ్చిన ఎన్ఎస్టీఎఫ్ డీసీ నిధులను దారిమళ్ళించి దోచుకున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏజెన్సీ గిరిజన గ్రామాలలో ఒక రోడ్డు వేసిన దాఖలు లేవని, గిరిజనులకు పారిశ్రామిక రాయితీలు రద్దు చెయటమే కాకుండా ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్లించిన చరిత్ర హీనుడు జగన్ రెడ్డి అని ధారునాయక్ మండిపడ్డారు. ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా నడుస్తున్న పాఠశాలలను జీపీఎస్ పాఠశాలలుగా మార్చారని దీంతో అనేక పాఠశాలాలు మూతపడ్డాయని అన్నారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గిరిజనులకు సబ్సిడీ లోన్లు, భూమి కొనుగోలు పథకం ద్వారా భూమి లేని నిరుపేద గిరిజనులకు భూ పంపిణీ వంటి పథకాలను జగన్ రద్దు చేశారని, దళిత, గిరిజనులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, గత వైసీపీ ప్రభుత్వం పాలనలో ఇష్టారాజ్యంగా సాగాయన్నారు. జగన్ పాలనలో దేశమే నివ్వెరపోయేలా దళితులు, గిరిజనులపై దాడులు జరిగాయని, గిరిజన పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించే పథకాన్ని.. జగన్ రెడ్డి రద్దు చేసి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో గిరిజనులకు డోలీల కష్టాలు తీవ్రమయ్యాయని, జగన్ రెడ్డి పాలనలో ఏజెన్సీ గిరిజన గ్రామాలలో ఒక రోడ్డు వేయలేదన్నారు. నేటికి గిరిజనులు అనారోగ్యంపాలైతే రోగులను డోలీల్లో మోసుకెళ్లాల్సిన పరిస్థితి ఉందని, రోడ్లు లేక, వైద్యం అందకా గిరిజనులు మృత్యువాత పడుతున్నారని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు.



గత వైసీపీ ప్రభుత్వంలో గిరిజన మంత్రి గా ఉన్న రాజన్న దొర స్వలాభం కోసం ఇలాంటివి ఏమీ పట్టనట్లు, కేంద్రం నుండి వచ్చిన నిధులను దారి మళ్లించిన, ఆదివాసీల మీద దాడులు,అత్యాచారాలు జరిగిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని మండిపడ్డారు. వైకాపా పాలనలో తీవ్ర అన్యాయానికి ఆదివాసీలు గురి అయ్యారని, టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గిరి పుత్రుల అభివృద్ధికి బాటలు వేస్తూ రాష్ట్రంలో వందకు పైగా జనాభా కలిగిన 130 గిరిజన తండాలలో తొలి దశలో 130 రోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి కి సంక్షేమానికి పెద్ద పీట వేయనుందని ధారునాయక్ వెల్లడించారు.

# కనకదుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

◆టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్

ఉయ్యూరు (చైతన్యరథం): రాష్ట్రంపై శ్రీకనకదుర్గమ్మ వారి ఆశీస్సులు ఉండాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవీబీ రాజేంద్రప్రసాద్ ఆకాంక్షించారు. శ్రీ దేవీ నవరాత్రులలో భాగంగా కంకిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన పూజాది కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... నవరాత్రులలో భాగంగా ఎనిమిదో రోజు అయిన బుధవారం దుర్గాదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తున్నారని, రాష్ట్రంలోని ప్రజలందరిపై ఆ చల్లని తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని, అలాగే రాష్ట్రం అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందేలా అమ్మవారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఉత్సవ కమిటీ చైర్మన్ రోహిణి, వైస్ చైర్మన్ పులి శ్రీనివాసరావు, చలవది రాజా గురవయ్య, వణుకూరు విక్రమ్, కొండా నాగేశ్వరరావు, బొర్రా వెంకట్, ఏనుగ జయ, పచ్చిపాల రాజా, శివ పార్వతి, నాగశ్రీ, సలీం, అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలి

## ◆టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న లావు, ప్రత్తిపాటి, ఆలపాటి

చిలకలూరిపేట (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను భారీమెజార్టీతో గెలిపించాలని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. 120 రోజుల్లోనే దేశంలో ఎక్కడా జరగని విధంగా పనులు చేశామని యువతకు చెప్పిమరీ ఓట్లు అడగాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గురువారం సాయంత్రం చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆధ్వర్యంలో టీడీపీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి, రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రతన్ టాటా మృతికి సభావేదికగా సంతాపం తెలిపారు. అనంతరం అర్హులైన పట్టభద్రుల ఓటు నమోదుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. టీడీపీ, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తలు స్పందించి పట్టభద్రులంతా నమోదయ్యేలా చూడాలన్నారు. మొదట మాట్లాడిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి... ఐదేళ్లు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అవిశ్రాంతంగా పోరాడారని, ఆయనను గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేశారన్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల 33అసెంబ్లీ స్థానాల పరిధి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటిని ఎంపిక చేసినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యకర్తలను ఆదుకోవడమే ధ్యేయమని, అందులో ఎటువంటి పక్షపాతం లేదన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులుతో కలిసి ఈ నియోజకవర్గంలో ఐదేళ్లలో అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. రూ.3 వేల పింఛన్ రూ.4 వేలు, రూ.6 వేలు, రూ.15 వేలకు పెంచి ఇస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు ఉండబట్టే ఈ పథకాలు అమలు చేస్తున్నామని, జగన్‌రెడ్డి చేసిన అప్పులకు ఈ పింఛన్లు, జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేది కాదన్నారు. 33 నియోజకవర్గాల్లో ఓటు నమోదును పోటీపడి చేర్పాల్సిన అవసరం ఉందని, ఈసారి చిలకలూరిపేట నుంచి వీలైనంత ఎక్కువగా 20 వేల నుంచి 25 వేల మధ్య చేర్పగలిగి కూటమి అభ్యర్థి రాజేంద్రప్రసాద్‌కి వేయించగలిగితే



33 నియోజకవర్గాల్లో చిలకలూరిపేట నియోజకవర్గం ముందు వరుసలో నిలిచే అవకాశం ఉందన్నారు. ఇది పూర్తయిన తర్వాత పార్టీ సభ్యత్వాలు కూడా చేయించాలన్నారు.

**ఆలపాటి గెలుపునకు సహకరించాలి : ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయులు**

ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయులు పిలుపునిచ్చారు. సాంకేతిక విద్యా శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉందని, 31 ఏళ్లకే ఉమ్మడి రాష్ట్రానికి మంత్రి అయ్యారని, ఆయనకు చాలా అనుభవం ఉందని, ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆయనకు మనమంతా సహకరించాలన్నారు. పల్నాడు జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో ఓటు నమోదు కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టాలన్నారు. వీలైనంత ఎక్కువమందిని ఓటరుగా నమోదు చేసే బాధ్యత తమదని, తనతోపాటు 7 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, కార్యకర్తలు బాధ్యతతో పనిచేస్తారని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో చేసిన దోపిడీకి రూ.4-5 కోట్లు వెనక్కి ఇచ్చారని, ఈ ప్రభుత్వంలో కూడా అలా జరగకూడదనే వెనక్కి ఇచ్చేలా చేశామన్నారు. ఎవరైనా దోపిడీ చేస్తే పరిహారాన్ని వెనక్కి చెల్లించాల్సిందేనని చెప్పారు. తప్పుచేసిన ఎవరైనా పరిహారం చెల్లించాల్సిందేనని, కేసులు పెట్టి హింసించడం తనతోపాటు ప్రత్తిపాటికి ఆసక్తి లేదన్నారు. ఎవరికైతే అన్యాయం జరిగిందో వారికి న్యాయం చేయమనే చెబుతున్నామన్నారు.

**వ్యవస్థలను నిర్వీర్యం చేసిన ఘనుడు జగన్‌రెడ్డి : ఆలపాటి రాజేంద్రప్రసాద్**

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా ఎంపిక చేసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి, మంత్రి లోకేష్‌కి ఆలపాటి రాజేంద్రప్రాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు ఎన్నో ఏళ్ల నుంచి చిలకలూరిపేటతో అవినాభవ సంబంధం ఉందని, తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీతో పాటు తమను కూడా కాపాడిన వ్యక్తి ప్రత్తిపాటి పుల్లారావు అని తెలిపారు. తామంతా కలిసి పనిచేసి 2014 ఎన్నికల్లో జిల్లాలో పార్టీని గెలిపించామన్నారు. వైసీపీ పాలన వల్లన రాజధాని లేనిరాష్ట్రంగా, ప్రాజెక్టులు, పరిశ్రమలు లేని రాష్ట్రంగా, అత్యాచారాలు, అగాథాలు ఏర్పడిన రాష్ట్రంగా, గంజాయి వనం రాష్ట్రంగా చేసిన నాయకత్వాన్ని గత ఐదేళ్లలో చూశామన్నారు. వ్యవస్థలను ఎన్ని విధాలుగా నిర్వీర్యం చేయాలో అన్నివిధాల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ఎలాంటి సందర్భంలో ఎన్నికలు జరిగినా కూడా మరోసారి పొరపాటు చేయకూడదన్నారు. జగన్‌రెడ్డిది విచిత్రమైన స్వభావమని, ఇలాంటి విషపురుగులను ఎక్కడా కూడా రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉందన్నారు.



సంతాపం: రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు లోటని, టాటా గ్రూప్‌ను ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని తెచ్చిపెట్టిన విజనరీ. సామాజిక సేవలలో ఆయన పాత్ర ఆదర్శనీయమని సీనియర్ జర్నలిస్ట్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు.

# దేవాదాయ శాఖను ప్రక్షాళన చేయాలి

## ◆ఆలయాల్లో అర్చకులకే తొలి ప్రాధాన్యతనిచ్చే జీవో 223 విడుదల హర్షణీయం
## ◆దేవాదాయ శాఖలో పనిచేస్తున్న అన్య మతస్తుల్ని తక్షణమే తొలగించాలి
## ◆డిమాండ్ చేసిన రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ



గుంటూరు (చైతన్యరథం): దేవాదాయ శాఖను వెంటనే ప్రక్షాళన చేయాలని, ఆ శాఖలో పనిచేస్తున్న అన్యమతస్తుల్ని తొలగించాలని రాష్ట్ర బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న దేవాలయాల అర్చకులకు ఆగమ సాంప్రదాయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం జీవో.223 జారీ చేయడం పట్ల రాష్ట్రంలో ఉన్న అర్చకులు, బ్రాహ్మణ సంఘాలు, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ జీవో అమలుపరిచే విధానంలో దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులకు ఏ మాత్రం సహకరించే పరిస్థితులు కనిపించడం లేదని, ఇంత కాలం దేవాదాయ శాఖలో తిష్టవేసిన కొంతమంది అధికారులకు ఈజీవో మింగుడు పడనివ్వడం లేదన్నారు. ఈ మేరకు గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో సిరిపురపు శ్రీధర్ శర్మ మీడియాతో మాట్లాడుతూ... గతంలో పలు దేవాలయాల్లో ఈవోలు, అధికారులు అగమశాస్త్రాలకు విరుద్ధంగా వ్యవహరించినప్పటికి వారి చర్యలను ఖండించలేక, వారి దురాగతాలను ఎవరికీ చెప్పుకోలేని స్థితిలో పలువురు అర్చకులు ఆ దేవుడికే మొరపెట్టుకునేవారని అంతలా అర్చకుడిని దేవాదాయ శాఖ అధికారులు భయపట్టే వారని అన్నారు. ఈ సమయంలో ప్రభుత్వం విడుదల చేసిన జీవో 223తో దేవాలయాలపై పెత్తనం తమ చేతుల్లోంచి పోతుందన్న భయంతో అధికారులు వివిధ రకాల కుట్రలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. సనాతన ధర్మం పేరుతో దేవాలయాలకు అర్చకులకు, అనుకూలంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుమలలో వారాహి డిక్లరేషన్ ఇస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన ప్రభుత్వం ద్వారా డెడికేషన్ జీవో అందజేశారని... ఈ చర్యను తాము స్వాగతిస్తున్నామని శ్రీధర్ శర్మ వెల్లడించారు. మరోవైపు దేవాదాయ శాఖలో ఉన్న అన్యమతస్తుల్ని తొలగించడంతో పాటు ఇతర శాఖలకు బదిలీ చేసేవిధంగా ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవో జారీ చేస్తే బాగుంటుందని సూచించారు. ఇప్పటికే దేవాదాయ శాఖలో అనేకమంది తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో పనిచేస్తున్నారని, చాలామంది ఈ శాఖలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఈవోలు, ఏసీలు, డీసీలు ఇన్స్పెక్టర్లుగా ప్రమోషన్లు పొందారని, దీనిపైన ప్రభుత్వం విచారణ చేయాలని కోరారు. దేవాదాయశాఖకు చెందాల్సిన సొమ్మును వేలం పాటల పేర్లతో సగంపైగా అధికారులే నొక్కేస్తున్నారని, గత జగన్ ప్రభుత్వంలో దేవాదాయశాఖ భూములను శాఖలోని ముఖ్యఅధికారులే వైసీపీ పార్టీ నాయకులకు దోచుకునేందుకు సహకరించారని శ్రీధర్ శర్మ ఆరోపించారు. ప్రస్తుత ఎండోమెంట్ కమిషనర్ సత్యనారాయణ గత జగన్ ప్రభుత్వంలో ఎన్నో అరాచకాలు, అక్రమాలు చేశారని, ఆయన ఇప్పటికీ కూటమి ప్రభుత్వం ఎందుకు కమిషనర్‌గా కొనసాగిస్తుందో అర్థం కావడంలేదన్నారు. ఆగమాలు, శాస్త్రాలు, వేదాలు ఏమాత్రం తెలియని దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది దేవాలయాలపై, అర్చకులపై పెత్తనం, నియంతృత్వం చేయకుండా దేశంలో తొలిసారిగా జీవో.232 విడుదల చేయడం హర్షణీమని. వేద పండితులు, ఘనాపాటీలు, పీఠాధిపతులతో చర్చించి వారి సలహాలు సూచనలతో ఈ జీవొని పూర్తిస్థాయిలో అమలయ్యేలా చూడాలని శ్రీధర్ శర్మ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ ప్రతిపక్షంలో ఇచ్చిన హామీ మేరకు అర్చకులకు రూ.15,000లుగా జీతాల పెంపు, ధూపదీప నైవేద్యాల కింద రూ.10 వేలు సమకూర్చడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి శబరి, వద్దమాను ప్రసాద్, చిలుమూరు ఫణి, వంగవీటి చైతన్య, కూరపాటి కిషోర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే నెల్లూరును నెంబర్ వన్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం

## ◆నగరంలోని పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ధర్మవరం సుబ్బారావు

నెల్లూరు సిటీ (చైతన్యరథం) : నెల్లూరు నగరాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్మార్ట్ సిటీగా తీర్చిద్దేందుకు రాష్ట్ర పురపాలక శాఖమంత్రి పి.నారాయణ పనిచేస్తున్నారని, ఆయన సూచనల మేరకు నగరంలో తాము నిరంతరం పారిశుద్ధ్యం, తాగునీరు సరఫరా వంటి మౌలిక అంశాలపై ప్రధానంగా దృష్టిసారించామని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. గురువారం 47వ డివిజన్ చిన్నబజార్, మహాలక్ష్మి దేవాయలం సెంటర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్యం పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... నెల్లూరును సమగ్ర అభివృద్ధి చేస్తామని ఇచ్చిన మాట కోసం మంత్రి నారాయణ పనులు చేపడుతున్నారని, అందులో భాగంగా పలు డివిజన్లలో అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాలను వెంటనే శుభ్రం చేస్తున్నారని అన్నారు. ఖాళీ స్థలాల్లో ఉన్న వ్యర్థాలు, చెట్లను తొలగించేలా చర్యలు చేపడుతున్నామని, దోమల వృద్ధికి అపరిశుభ్ర ప్రదేశాలే కారణమని, అలాంటి ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా నెల్లూరు ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. మురుగు కాలవల్లో ఎక్కువగా ప్లాస్టిక్ వ్యర్థాలు పెరుకుపోతున్నాయని దీంతో మురుగు నీరు పారుదలకు అడ్డుగా ఉండటంతో వాటిని తొలగించేందుకు ప్రత్యేకంగా గల్పర్ మిషన్ ఉపయోగిస్తున్నామని తెలిపారు. మంత్రి నారాయణ సూచన మేరకే నెల్లూరు సిటీ క్లీన్ అండ్ గ్రీన్ స్మార్ట్ సిటీ దిశగా తీర్చిదిద్దేందుకు ఆయన స్ఫూర్తితో, వారి అడుగుజాడల్లోనే నడుస్తామని అన్నారు. 2024 సంబంధించిన సదరం సర్టిఫికెట్ (వికలాంగుల ధ్రువీకరణ పత్రం): అక్టోబర్ %-% డిసెంబర్ వరకు స్లాట్ బుకింగ్ ఓపెన్ చేసి ఉంటుందని 47వ డివిజన్ లో ఎవరైనా వికలాంగులు ఉంటే దగ్గరలోని మీ సేవ కార్యాలయానికి వెళ్లి సదరన్ బుకింగ్ చేసుకోవాలని డివిజన్ టీడీపీ అధ్యక్షుడు ధర్మవరం గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# ఇంకెన్నాళ్లు ఈ బురద రాజకీయం జగన్ రెడ్డీ?

◆పైసా విదల్చకపోగా పచ్చి అబద్ధాలతో ధర్నాలా?

◆వరద బాధితులకు ఇస్తానన్న కోటి ఎక్కడ?

◆అండగా నిలిచిందెవరో.. నిండా ముంచిందెవరో ప్రజలకు తెలుసు

◆బుడమేరు పాపమంతా జగన్ రెడ్డిదే

◆మద్యం కుంభకోణం గురించి జగన్ ముఠా మాట్లాడడం హాస్యాస్పదం

◆ఐదేళ్ల మద్యం సిండికేట్ బండారం నిగ్గుతేలుస్తామని వీరంకి వెంకట గురుమూర్తి హెచ్చరిక



విజయవాడ (చైతన్యరథం): వరదలతో విజయవాడ అతలాకుతలమై, లక్షలాది మంది ప్రజలు అవస్థలు పడితే ఏ రోజు కూడా బాధితులకు అండగా నిలవని జగన్‌రెడ్డి.. ఈ రోజు బాధితులకు అన్యాయం జరిగిందంటూ రోడ్డెక్కడం హాస్యాస్పదంగా ఉందని తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఎద్దేవా చేశారు. వరదల సమయంలో వైసీపీ నాయకులు విహార యాత్రకు వచ్చినట్లు వచ్చి వెళ్లడం తప్ప.. ఏ రోజైనా బాధ్యతగా మసలుకున్నారా అని ప్రశ్నించారు. బాధితులకు కోటి సహాయం ప్రకటించిన జగన్‌రెడ్డి ఆ సొమ్ము ఎప్పుడు ప్రభుత్వానికి అందిస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల ప్రజల సొమ్ము జేబులో వేసుకున్న జగన్ రెడ్డి ప్రజల కోసం పైసా ఖర్చు చేయడానికి ముందుకు రాలేదన్నారు. పైగా.. 150 టన్నుల బరువుండే పడవలతో ప్రకాశం బ్యారేజీని గుద్ది జిల్లా మొత్తాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. ఇలాంటి మూరు?లు ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి నోరు జారితే సహించేది లేదన్నారు. పది రోజుల పాటు చంద్రబాబు అక్కడే ఉండి ప్రజలకు భరోసా కల్పిస్తూ, అధికారుల్ని పరుగులు పెట్టించారు. వరద నీటిలో తిరుగుతూ విజయవాడ నగర ప్రజలను కంటికి రెప్పలా కాపాడిన వ్యక్తిని జిల్లా ప్రజలంతా దైవంలా భావిస్తున్నారు. వరదలొచ్చిన నెలన్నర తర్వాత రోడ్డెక్కి పెయిడ్ బ్యాచ్‌తో నిరసనలు, ధర్నాలు అంటూ డ్రామాలాడడాన్ని విజయవాడ ప్రజలంతా చీదరించుకుంటున్నారు. జగన్ రెడ్డి దోపిడీకి, వారి అవినీతి కారణంగానే బుడమేరు కట్ట కొట్టుకుపోయి ముంపునకు గురైందన్నారు. బుడమేరును ఆక్రమించుకున్న దుర్మార్గులు బుడమేరు బాధితుల తరఫున పోరాడుతున్నట్లు డ్రామాలాడుతున్నారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్న బందిపోట్ల ముఠా ఈ రోజు బందులు చేస్తే ప్రజలు మద్దతివ్వబోరు.

మద్యం పాలసీ అమలులో ఏదో జరిగిపోయిందంటూ మాట్లాడుతున్న బులుగు ముఠా.. గత ఐదేళ్లలో జరిగిన దోపిడీ గురించి చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. మద్యం వ్యాపారం మొత్తాన్ని చేతుల్లో పెట్టుకుని కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీసిన వైసీపీ బ్యాచ్‌కు పాలసీని విమర్శించే అర్హత ఉందా? లిక్కర్ తయారీ, సరఫరా, అమ్మకం మొత్తాన్ని సొంత వారి చేతుల్లో పెట్టడం నిజం కాదా? ధరలు రెట్టింపు చేసి, కల్తీ మద్యాన్ని తాగించి ప్రజల్ని పీల్చి పిప్పి చేసింది మీరు కాదా?గత ఐదేళ్లలో కల్తీ మద్యం కారణంగా 55 వేలమంది చనిపోగా, 35 లక్షల మంది కిడ్నీ, పక్షవాతం, కంటి చూపు కోల్పోవడానికి మీరే కారణం. పేదల శవాలతో రాజకీయం చేసే మీలాంటి రాబందుల్ని ప్రజలు ఆదరిస్తారని ఆశించడానికి సిగ్గుపడాలి. మద్యం గురించి మాట్లాడితే ప్రజలంతా ఏకమై మడత పెడతారని గురుమూర్తి హెచ్చరించారు.

# రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు



◆ఎంపీ పార్థసారథి నివాళి

శ్రీ సత్యసాయి జిల్లా (చైతన్యరథం): ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటా మృతికి హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి సంతాపం వ్యక్తం చేశారు. గురువారం పెనుకొండ పట్టణంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి.కే పార్థసారథి మాట్లాడుతూ... ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్ చైర్మన్, పద్మ విభూషణ్, భారత దేశ జాతిరత్నం రతన్ నోవల్ టాటా మరణం భారతదేశానికి తీరని లోటు అని, భారత పారిశ్రామిక రంగానికి కాదు, ప్రపంచ పారిశ్రామిక రంగానికి రతన్ టాటా ఆదర్శంగా నిలిచారన్నారు. ఆయన నేతృత్వంలో ఉప్పు నుండి మొదలుకొని, విమానయాన రంగంలో వరకు భారత దేశపు అణువణువులో టాటా అనే పేరు ప్రతిధ్వనించేలా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారని, ఆయన హయాంలో టాటా అంటే భారతదేశపు ఉనికిగా అంతర్జాతీయ సమాజం ముందు నిలబెట్టారని పేర్కొన్నారు. కేవలం పారిశ్రామిక వేత్తగా కాకుండా గొప్ప మానవతావాదిగా ఆయన సమాజానికి చేసిన సేవలు అనిర్వచనీయమని, కోవిడ్ సమయంలో రూ.1500 కోట్లు విరాళం ఇచ్చి ప్రజల్ని ఆదుకున్నారని అన్నారు. ఈ బాధాకరమైన సమయంలో తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, టాటా గ్రూప్ సంస్థల కుటుంబ సభ్యులకు, ఆయన అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రతన్ టాటా అనే పేరు ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోతుంది, ప్రతీ తరానికి ఆదర్శప్రాయంగా నిలచిన మహోన్నత వ్యక్తికి అంతిమ వీడ్కోలు తెలియజేస్తున్నామని పార్థసారథి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బెజవాడ దుర్గమ్మ సేవలో బుద్ధా వెంకన్న

◆కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు

విజయవాడ (చైతన్యరథం): ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత శ్రీకనకదుర్గమ్మ వారిని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు దర్శన ఏర్పాట్లు చేయగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం వేదపండితులు బుద్దా వెంకన్న కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుద్దా వెంకన్న మాట్లాడుతూ... ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, అమ్మవారి దయతో రాష్ట్రంలో రాక్షస పాలన అంతమైందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ లభించిందని, ఇకపై అన్ని విజయాలే చేకూరి రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెట్టాలని కోరుకున్నట్లు తెలిపారు. దసరా నవరాత్రుల సందర్భంగా సామాన్య భక్తులకు అమ్మవారి దర్శనం భాగ్యం కల్పించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, క్యూలైన్‌లో వేచి ఉండే భక్తుల కోసం మంచినీరు, పాలు, ఆహారం అందిస్తున్నారని అన్నారు. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజు పెద్దసంఖ్యలో భక్తులు అమ్మవారికి దర్శించుకున్నారని ఈ క్రమంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అన్ని చర్యలు చేపట్టారని తెలిపారు.

# కూటమి పాలనలో మద్యం సిండి'కేటు'ల ఆటలు సాగవు

◆టీడీపీ అధికార ప్రతినిధి ఎన్‌బి సుధాకర్‌రెడ్డి స్పష్టీకరణ

చిత్తూరు, చైతన్యరథం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి పాలనలో మద్యం సిండికేట్ల ఆటలు సాగవని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పారదర్శక పాలనే ఇందుకు కారణమని పేర్కొన్నారు. కొందరు స్వార్థపరులు అడ్డంకులు కల్పించినా భారీ సంఖ్యలో దరఖాస్తులు రావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. మొదట నిర్ణయించిన ఆఖరు రోజయిన తొమ్మిదవ తేదీ నాటికి 3396 దుకాణాలకు 57,709 దరఖాస్తులు అందాయని, 1154.18 కోట్ల ఆదాయం చేకూరిందని చెప్పారు. ఈనెల 11వ తేదీ వరకు గడువు పొడిగించినందున మరో 40 వేలకు పైగా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనివల్ల 800 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. మొత్తం మీద 2000 కోట్లకు పైగా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొంతమంది అక్రమ వ్యాపారులు సిండికేట్లుగా ఏర్పడి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ప్రయత్నం చేశారని, అయితే ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు



రవీంద్ర వారి ఆటలు సాగనివ్వలేదని చెప్పారు. సిండికేట్లతో చేతులు కలిపే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరికలు చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలినుంచి మద్యం దుకాణాల కేటాయింపు పారదర్శకంగా ఉంటుందని చెపుతున్నారని చెప్పారు. జగన్ పాలనలో అక్రమాలకు అలవాటు పడిన కొందరు సిండికేట్లను ప్రోత్సహించాలని చూసి భంగపడ్డారని చెప్పారు. 14వ తేదీన లాటరీ పద్ధతిలో పారదర్శకంగా డ్రా తీసి దుకాణాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. 16వ తేదీ నుంచి కొత్త సరసమైన ధరలతో నాణ్యమైన మద్యం అందిస్తామని చెప్పారు. స్థానికంగా ఎవరైనా దుకాణదారులను ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని సుధాకర్ రెడ్డి హెచ్చరించారు.

# వరద సాయంపై నీలి మీడియా రోత రాతలు

◆రూ.203 కోట్ల సాయంలో రూ.534 కోట్లు దోచుకున్నారంటూ దుష్ప్రచారం

◆చర్యలు తీసుకోవాలని విజయవాడ పోలీసులకు ఫిర్యాదు చేసిన న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ

విజయవాడ (చైతన్యరథం): విజయవాడ వరద సాయంపై వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అతని ముఠా, నీలి మీడియా చేస్తున్న దుష్ప్రచారంపై చర్యలు తీసుకోవాలి ప్రముఖ న్యాయవాది, టీడీపీ లీగల్‌సెల్ సభ్యుడు గూడపాటి లక్ష్మీనారాయణ విజయవాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం లక్ష్మీనారాయణ మీడియాతో మాట్లాడుతూ... వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తంగా రూ.203 కోట్ల మేర సాయం చేస్తే అందులో రూ.534 కోట్ల దోపిడి జరిగిందని జగన్‌రెడ్డి అతని ముఠా



తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. నష్టపోయిన కుటుంబాలకు జిల్లా యంత్రాంగం ద్వారా ఖర్చు చేసిన మొత్తం వరద సాయం విలువ రూ.139.75 కోట్లు... సివిల్ సప్లయిస్ వారు అదనంగా రూ.63.60 కోట్ల విలువైన బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. మొత్తంగా కలిపి రాష్ట్ర ప్రభుత్వం రూ.203.3 వరదసాయంగా ఖర్చు చేయడం జరిగింది. కానీ వైసీపీ నీలిమీడియా పత్రికలో మాత్రం రూ.534 కోట్లు బొక్కేశారంటూ విష ప్రచారం చేస్తుంది. ఫుడ్ ప్యాకెట్ల కోసం రూ.57.45 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఒక్కొక్క ప్యాకెట్టు రూ.50 చొప్పున 1,14,90,410 ప్యాకెట్లకు ప్రభుత్వం చెల్లించింది. అయితే తప్పుడు పత్రిక సాక్షిలో రూ.368 కోట్లు అని రోత రాతలు రాశారు. తాగునీటి బాటిళ్ల కోసం 500 ఎంఎల్ బాటిల్స్ 80 లక్షలు సరఫరా చేశాం.. ఒక్కొక్క బాటిల్ రూ.7 చొప్పున రూ.5.60 కోట్లు ఖర్చు పెట్టారు. లీటర్ వాటర్ బాటిళ్లు మొత్తం 43,25,796 పంపిణీ చేయగా ఒక్కొక్క వాటర్ బాటిల్ ఖర్చు రూ.13లు చొప్పున రూ.5.62 కోట్లు ఖర్చయింది. 500 ఎంఎల్, లీటర్ వాటర్ బాటిళ్లకు ఖర్చు పెట్టింది రూ.11.22 కోట్లయితే.. నీలి మిడియాలో రూ.26 కోట్లు మింగేశారంటూ రాశారు. అలాగే శానిటేషన్ కు అసలు ఖర్చు చేసింది రూ.18.34 కోట్లు అయితే రూ.51 కోట్లు దోచేశారని విషప్రచారం చేస్తున్నారు. అగ్గిపెట్టలకు, కొవ్వొత్తులకు కోసం రూ.23 కోట్లు దోచుకున్నారని ప్రచారం చేయడం దుర్మార్గమని లక్ష్మీనారాయణ మండిపడ్డారు.

